




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 26-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 167 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## కర్నూలు విమానాశ్రయం ప్రారంభించిన సీఎం జగన్

### ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా నామకరణం

### ప్రారంభంలో బెంగళూరు, చెన్నై, విశాఖకు సర్వీసులు





ఓర్వకల్లు: మేఘాలలో తేలిపోవాలన్న కర్నూలు జిల్లావాసుల కల ఎట్టకేలకు నెరవేరింది. ఓర్వకల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన కర్నూలు విమానాశ్రయాన్ని ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎయిర్ పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనా థ్‌రెడ్డి, గౌతంరెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. " కర్నూలు జిల్లా చరిత్రలో ఇది సుదినం. ఈనెల 28 నుంచి ఓర్వకల్లులో విమానాల రాకపోకలు ప్రారంభమవు తాయి. ప్రారంభంలో బెంగళూరు, చెన్నై, విశాఖకు సర్వీసులు. ఒకేసారి నాలుగు విమానాలు పార్క్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఓర్వకల్లు విమానాశ్రయం రాష్ట్రంలో ఆరోది. న్యాయ రాజధానిని మిగతా రాష్ట్రాలతో ఓర్వకల్లు కలుపుతుంది" అని సీఎం వివరించారు.

**3 విభాగాలుగా విమానాశ్రయం**


1010.08 ఎకరాల్లో...: గత ప్రభుత్వం ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా ప్రకటించిన నేపథ్యంలో అందుకనుగుణంగా విమానాశ్రయం ఏర్పాటుకు నాంది పలికింది. గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మూడు విభాగాలుగా ఉంటుందని అధికారులు తెలిపారు. మొదటి విభాగం ప్రతిపాదిత అప్రాన్. అందులో ఎనిమిది విమానాలు నిలిపేందుకు అవకాశం ఉంటుంది. మరమ్మతులకు గురైన విమానాలకు నిలయంగా

తరువాయి 2లో..

## మహిళలకు 50 శాతం

# రిజర్వేషన్ కల్పించాలి

- జాతీయ రాజకీయాలలో గానీ, చట్ట సభలలో గానీ మహిళల ప్రాతినిధ్యం పెరగలేదు.
- జాతీయ పార్లమెంట్లలో మహిళల ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం చాలా దిగువన ఉండి పోయింది.
- ఏపీలో మునిసిపాలిటీలు, కార్పొరేషన్లాల్లో 60 శాతం మహిళలకు మేయర్, ఛైర్‌పర్సన్ పదవులు దక్కడం మహిళా ప్రాతినిధ్యంనికి నాంది.
- మహిళా సాధికారతకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తోంది
- నామినేటెడ్ పోస్టులు, చట్ట సభలలో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేస్తూ చట్టం తీసుకురావలి.
- రాజ్యసభలో ప్రభుత్వానికి వి.విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ : చట్ట సభలలోను, నామినేటెడ్ పదవుల్లోను మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని రాజ్యసభలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ఈ అంశంపై సభలో మాట్లాడారు. 1962 లోక్‌సభ ఎన్నికల్లో 46.7 శాతం మంది మహిళా ఓటర్లు పాల్గొనగా 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి అది 67.18 శాతానికి పెరిగిందని అన్నారు. దీనికి అనుగుణంగా రాజకీయాలలో గానీ, చట్ట సభలలో గానీ మహిళల ప్రాతినిధ్యం పెరగలేదు. ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సేకరించిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్లలో మహిళల ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం చాలా దిగువన ఉండి పోయిందని అన్నారు. 1998లో 95వ స్థానంలో ఉన్న భారతదేశం 2021 నాటికి 148వ స్థానానికి పడిపోయింది.

దీనికి విరుద్ధంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికలలో 60 శాతం మంది మహిళలకు మేయర్, ఛైర్‌పర్సన్ పదవులు దక్కడం మహిళా ప్రాతినిధ్యం దిశగా వేసిన ముందడగుగా ఆయన అభివర్ణించారు. మొత్తం 86 ఉన్నత పదవులలో 52 మహిళలే దక్కించు కున్నారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇదో రికార్డు. మహిళా సాధికారిత దిశగా, పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి ఇది ప్రబల తార్కాణమని విజయసాయి రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 1 లక్షా 50 వేల పంచాయతీలలో 50 శాతం పైగా అంటే 78 వేల పదవులను మహిళలే అలంకరించారు.

మహిళలు అత్యధిక సంఖ్యలో ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావడానికి రిజర్వేషన్లు ఎంత అవసరమో దీనినిబట్టి స్పష్టం అవుతోంది. కాబట్టి అన్ని నామినేటెడ్ పోస్టులు, చట్ట సభలలో మహిళలకు 50 శాతం స్థానాలను రిజర్వ్ చేస్తూ చట్టం తీసుకురావలసిన ఆవశ్యకత ఉంది.

ఈ దిశగా చట్టం రూపకల్పనకు కృషి చేయవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎస్సి, ఎస్టి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



- స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా ఇంకా కుల వివక్ష పోలేదు.
- టిడిపి ప్రభుత్వ హయాం లో ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టించారు.
- సీఎం వైఎస్ జగన్ ఎస్సి, ఎస్ టి లకు ప్రత్యేక కార్పొరేషనలు ఏర్పాటు చేసి తగిన నిధులు గుర్తింపు ఇస్తున్నారు.
- ఎస్ సి చట్టాలను పటిష్టం గా అమలు చేయాల్సిన బాధ్యత అదికారులదే.
- పాయకరావుపేట ఎమ్మెల్యే, అసెంబ్లీ ఎస్ సి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్ల బాబూరావు

అమరావతి: ఎస్సి, ఎస్టి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని పాయకరావుపేట ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్ సి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్ల బాబూరావు కోరారు.బుధవారం ఆయన అమరావతి సచివాలయంలో జరిగిన ఎస్ సి చట్టాల అమలు పై ప్రజాప్రతినిధులు అధికారులతో జరిగిన సమావేశం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతో స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా ఇంకా కుల వివక్ష పోలేదన్నారు.గత టిడిపి ప్రభుత్వ హయాం లో ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయన్నారు.చట్టాలు సరిగా అమలు చేయలేదన్నారు. చంద్రబాబు తో పాటు మంత్రులు ఎమ్మెల్యే లు దళితుల పై దాడులను ప్రోత్సహించారని వారి పట్ల చులకనగా మాట్లాడారన్నారు. దానికి మూల్యం చెల్లించుకున్నారు అని చెప్పేరు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సి

తరువాయి 2లో..

## 5జీ మొబైల్ సర్వీసుల ట్రయల్‌కు సన్నాహాలు

న్యూఢిల్లీ : దేశంలో 5జీ మొబైల్ సేవల ట్రయల్ రన్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి సంజయ్ ధోత్రే తెలిపారు. రాజ్యసభలో గురువారం వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 5జీ ట్రయల్ రన్‌లో భాగంగా భారత్‌కు మాత్రమే పరిమితం అయ్యే యూజ్డ్ కేసులను పరీక్షించేందుకు ఇతర మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరుపుతోందని అన్నారు. పరిమిత భౌగోళిక ప్రాంతంలో, నిర్దేశించిన కాలపరిమితిలో, ఐసోలేటెడ్ నెట్‌వర్క్ ఎన్విరాన్‌మెంట్‌లో 5జీ యూజ్డ్ కేసులను పరీక్షించేందుకు టెలికామ్ సర్వీసు ప్రొవైడర్లను ఆహ్వానించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు భారతీ ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్, రిలయన్స్ జియో, వోడాఫోన్ ఇండియా నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని చెప్పారు. 5జీ మొబైల్ సర్వీసెస్‌కు అవసరమైన ఎక్విప్‌మెంట్ సమకూర్చేందుకు

తరువాయి 2లో..

## ఏపీలో మళ్లీ పెరిగిన కరోనా తీవ్రత



అమరావతి: ఏపీలో కరోనా తీవ్రత క్రమంగా పెరుగుతోంది. 24 గంటల వ్యవధిలో నమోదయ్యే కేసుల సంఖ్య భారీగా పెరిగింది. ఒక్కరోజు వ్యవధిలో 35,196 నమూనాలను పరీక్షించగా 758 మందికి కొవిడ్ నిర్ధారణ అయింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 175, అత్యల్పంగా పశ్చిమగోదావరి జిల్లాలో 13 కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బులెటిన్‌లో వెల్లడించింది. తాజా సంఖ్యతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 8,95,879కి చేరింది.

24 గంటల వ్యవధిలో కొవిడ్ చికిత్స పొందుతూ నలుగురు మృతిచెందారు. చిత్తూరు జిల్లాలో ఇద్దరు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున

తరువాయి 2లో..

## బ్యాంకుల ప్రైవేటీకరణపై

# కేంద్రంతో చర్చిస్తున్నాం

### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్



న్యూఢిల్లీ: పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో ప్రారంభమైన ఇండియా ఎకనమిక్ కాన్‌క్లేవ్ (ఐఈసీ)లో మాట్లాడుతూ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆరోగ్యకమైన

తరువాయి 2లో..

## టిడ్కో గృహ ఋణాలు త్వరితగతిన మంజూరు చేయండి

### - జివిఎంసి కమిషనర్ డా. జి సృజన



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహనిర్మాణ పథకంలో ఇండ్లు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పజెప్పేందుకు గాను తగు సహాయ సహకారాలు బ్యాంకర్లు అందించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన బ్యాంకు అధికారులను కోరారు. గురువారం, జివిఎంసి సమావేశమందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్లు, యు.సి.డి. సిబ్బందితో గృహ నిర్మాణాల కొరకు ఋణ మంజూరుపై సమావేశం నిర్వహించారు. 365 చదరపు అడుగులు మరియు 430 చదరపు అడుగుల గృహాల నిర్మాణాలకు గాను లబ్ధిదారులకు బ్యాంకు

తరువాయి 2లో..




# ఇంటింటా సుందరకాండ ద్వారా శ్రీవారికి 5 లక్షల విరాళం



తిరుమల : కలియగంలో భాగవన్నామ స్మరణే మొక్ష మార్గమని నమ్మిన కొందరు భక్తులు ఇంటింటా సుందరకాండ పారాయణం మొదలుపెట్టారు.. విశాఖపట్నం కి చెందిన శ్రీ వెంకట కృష్ణ అన్నమాచార్య సంస్థ సభ్యులు ,శ్రీమతి శింగంపల్లి వెంకట విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో ఒక నూతనమయిన శ్రీవారి సేవకు శ్రీకారం చుట్టారు..ఈ శ్రీవారి సభ్యులు సుమారు 25 మంది కలసి బృందంగా ఏర్పడి గత 4 సంవత్సరాలుగా ఇంటింటా సుందరకాండ పారాయణ గానం చేస్తున్నారు. దేశంలోని ముఖ్యమైన ప్రాంతలైన వారణాసి, నైమిశారణ్యం, భద్రాచలం, హైదరాబాదు, కాకినాడ, ఇంకా అనేక ప్రాంతాల్లో 348 సుందరకాండ పారాయాణాలు చేసి స్వామివారి వైశిష్టాన్ని తెలియచేసారు ..నేటికి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉన్నారు ..

ఇందులో భాగంగా, ఇంటింటా పారాయణ జరుపుకున్న గృహస్థులు ఇచ్చిన కొద్ది కొద్ది కానుకలను ఎంతో భక్తితో స్వీకరించి ఆ శ్రీవారి కథను పారాయణ చేస్తే వచ్చిన ఆ కానుకలు ఆ వడ్డీకాసుల వాడికే చెందాలి అనే దృఢ సంకల్పంతో పోగుచేసి 5 లక్షల రూపాయలు ను శ్రీవారికి అన్నప్రసాదం, గోసంరక్షణ, ప్రాణదాన ట్రస్టులకు ఎంతో అనందం గా సమర్పించడం జరిగింది. ఈ రోజ్ భక్తమండలి సభ్యలు శ్రీవారి ఆలయం ఎదుట స్వామివారి కీర్తనలు అలపించి..శ్రీనివాసుని దివ్య చరితను కీర్తించి తమ భక్తి భావన చాటుకున్నారు..ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతాల్లో సుందరకాండ పారాయణం చేసే అవకాశం భగవంతుడు కల్పించినందులకు మొదట వేకంతనాధునికి ధన్యవాదాలు తెలిపారు.. భవిష్యత్తు లో అమెరికా,ఇతర దేశాల్లో కూడా సుందరకాండ పారాయణం చెయ్యాలని సంకల్పించుకున్నట్టు తెలిపారు. ఇందుకు స్వామి వారి అనుగ్రహం తమకు కలగాలని ఆకాంక్షించారు.

తమ శక్తిమేరకు స్వామి వైభవాన్ని ప్రపంచం నలుమూలల చాటి తద్వారా వచ్చే ప్రతి రూపాయిని స్వామి చెంతకు చేరుస్తామన్నారు.. అనంతరం టిటిడి వారు కల్పించిన దర్శన భాగ్యాన్ని మహాప్రసాదంగా భావించి స్వామి వారిని దర్శించుకున్నారు.

# వినియోగదారుల కమీషన్ లో సభ్యుల నియామకం

శ్రీకాకుళం : వినియోగదారుల కమిషన్ లో నాన్ జ్యూడిషియల్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టడం జరిగిందని శ్రీకాకుళం జిల్లా కమిషన్ అధ్యక్షులు సివి సూర్య భాస్కరం తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేస్తూ జిల్లాలో రెండు పోస్టులు ఉన్నాయని అందులో ఒకటి మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. 35 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ కలిగి ఉండాలని, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా వ్యవహారాలు, పరిపాలన, ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక, సాంకేతిక, ఆరోగ్య తదితర రంగాల్లో కనీసం 15 సంవత్సరాల పాటు అనుభవం కలిగి ఉండాలని ఆమె తెలిపారు. దరఖాస్తుదారు తెలుగులో పరిజ్ఞానం ఉండాలని పదవ తరగతి వరకు కనీసం ఒక సబ్జెక్టుగా తెలుగు చదివి ఉండాలని ఆమె చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు లేదా 65 సంవత్సరాలు పూర్తయ్యే వరకూ సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ కార్యదర్శి చెల్లించే వేతనంతో సమానంగా వేతనంతో చెల్లించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఏడాదికి 3 శాతం మేర వేతనం పెరుగుదలకు అవకాశం ఉందని చెప్పారు. సభ్యులకు ఇంటి అద్దెతో పాటు రవాణా, సెలవు, ఎల్ టి సి, వైద్య ఖర్చులు తదితర సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 12వ తేదీలోగా సంబంధిత ఎక్స్ అఫిషియో కార్యదర్శి, కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్, ఐదవ బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్, ఏపీ సెక్రటేరియట్, వెలగపూడి, అమరావతి పేరున దరఖాస్తులు సమర్పించాలని ఆమె వివరించారు. అందిన దరఖాస్తులను షార్ట్ లిస్ట్ చేసి అభ్యర్థులకు మౌఖిక పరీక్షలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రవాణా ఖర్చులు చెల్లించడం జరగదని ఆమె స్పష్టం చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రభుత్వం ఎప్పుడైనా రద్దు చేసే అధికారం కూడా ఉందని ఆమె పేర్కొంటూ, మౌఖిక పరీక్షలో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా, పూర్వ అనుభవం వీటన్నింటి దృష్ట్యా ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. దరఖాస్తుల కొరకు http://www.apcivilsupplies.gov.in వెబ్ సైట్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు

మొదటి పేజీ తరువాయి

## టిడ్కో గృహ ఋణాలు త్వరితగతిన మంజూరు చేయండి

ఋణాలు మంజూరు చేయవలసి ఉంటుందని ఈ విషయమై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆమోదించడం జరిగింది అని కమిషనర్ బ్యాంకు అధికారులకు తెలుపుతూ, జివిఎంసి పరిధిలో సుమారు 16వేల మంది లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయడం నిమిత్తం రోడ్డు మ్యాప్ తయారు చేసుకోవాలని, లబ్ధిదారుల నుంచి లోన్ డాక్యుమెంట్ చేయుటకు అవసరమైన పత్రాలు రాబట్టేందుకు గాను బ్యాంకర్లు చెక్ లిస్టు అందించాలని కోరారు. బ్యాంకర్లు సూచించిన లోను దరఖాస్తు లబ్ధిదారులు చేత నింపి, సంబంధిత బ్యాంకు అధికారులకు అందించడానికి జోనల్ స్థాయిలో ఏర్పాట్లు చేయబడ్డాయని, బ్యాంకర్లు డాక్యుమెంటేషన్ ప్రక్రియ చేపట్టడానికి సహకరించాలని కోరారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువలన బ్యాంక్ మేనేజర్లు ఋణం మంజూరు విషయమై తగు దృష్టి సారించాలని కోరారు. కార్పొరేషన్ అదనపు కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించిన గృహాల స్థాయి ఆధారంగా ఋణాలు మంజూరు చేయవలసి ఉంటుందని, ఏమైనా సందేహాలు ఉన్నచో పి.డి.(యు.సి.డి.), జివిఎంసి వారిని సంప్రదించవలసినదిగా సూచించారు. ఈ సమావేశంలో పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు వివిధ బ్యాంక్ ల మేనేజర్లు, యు.సి.డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు విమానాశ్రయం ప్రారంభించిన జగన్

ఐసోలేషన్ అప్రాన్ ఏర్పాటు చేశారు. అందులో మూడు విమానాలను నిలపవచ్చు. భవిష్యత్తులో విమానాల రాకపోకల రద్దీ పెరుగుతుందన్న ఉద్దేశంతో ఫ్యూచర్ అప్రాన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం రూ.7 కోట్లతో నైట్ ల్యాండింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసింది. రూ.18 కోట్లతో అత్యాధునిక అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉంచారు. వీటిని ఇటీవల అమెరికా నుంచి రప్పించారు.

## ఎస్సి, ఎస్టి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

ఎస్ టి లకు ప్రత్యేక కార్పొరేషనలు ఏర్పాటు చేసి తగిన నిధులు గుర్తింపు ఇస్తున్నారు అని చెప్పేరు.ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణం గా ఎస్ సి చట్టాలను పటిష్టం గా అమలు చేయాల్సిన బాధ్యత అది కారులదే నన్నారు.రాజకీయాల్లోకి సీట్ల కేటాయింపులు మంత్రి వర్గం లో కూడా సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్ దే నన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మేకతోటి సూచ రిత సురేష్ విశ్వరూప్ తానేటి వనిత డిజిపి గౌతమ్ సవాంగ్ ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకుల ప్రైవేటీకరణపై కేంద్రంతో చర్చిస్తున్నాం

బ్యాంకింగ్ రంగమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. నిరర్థక ఆస్తుల భారంతో కుంగిపోయిన బ్యాంకింగ్ రంగాన్ని తిరిగి గాడిన పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇందులో భాగంగానే పలు బ్యాంకులను ప్రైవేటీకరించాలని నిర్ణయించింది. అయితే అన్ని బ్యాంకులను తాము ప్రైవేటీకరించబోమని ఇప్పటికే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఇక ఆర్థిక కార్యకలాపాలు ఇలాగే కొనసాగుతాయని, తాము 2022 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన వృద్ధి రేటు 10.5 శాతం అలాగే ఉంటుందని కూడా ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు ఆందోళన కలిగించే విషయమేనని ఆయన అన్నారు.

## ఏపీలో మళ్లీ పెరిగిన కరోనా తీవ్రత

మరణించారు. తాజా మరణాలతో రాష్ట్రంలో కొవిడ్‌తో మృతిచెందిన వారి సంఖ్య 7,201కి చేరింది. ఒక్కరోజులో 231 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం 3,469 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,48,75,597 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

## 5జీ మొబైల్ సర్వీసుల ట్రయల్‌కు సన్నాహాలు

స్వీడన్‌కు చెందిన ఎరిక్‌సన్, ఫిన్లాండ్‌కు చెందిన నోకియా, అమెరికాకు చెందిన మావెనిర్ కంపెనీలు దరఖాస్తు చేశాయి. 5జీ మొబైల్ సర్వీసులు క్రమేపీ ప్రారంభమై దానికి తగిన సాంకేతిక వాతావరణం అభివృద్ధి చెందుతూ డిమాండ్ పెరిగే కొద్దీ 5జీ సేవలను విస్తృతం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# 58వ వార్డ్ కార్పొరేటర్ గులిగిందల లావణ్య కు ఘన సన్మానం



ములగాడ: 58వ వార్డ్ ములగాడ గ్రామంలో జాషువ ఎస్సి యూవజన సంఘం ఆధ్వర్యంలో వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య ను గురువారం ఘనంగా సన్మానించారు. పెద్దాడ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, సోమరాజు, వేణుగోపాల్ రెడ్డి, నిర్మల, నారాయణ రెడ్డి, పెద్ద బాబు, సత్యనారాయణ, రాజు, రవి, పెద్దలు పాల్గున్నారు.

# మెడికవర్ లో అరుదైన శస్త్రచికిత్స



విశాఖపట్నం : మునికాంత (వయస్సు 40సం), గర్భాశయ సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స నిమిత్తం ఆసుపత్రికి రావడం జరిగింది. ఆపరేషన్ కు ముందుగా చేసే కొన్ని పరీక్షలో భాగంగా ఈసీజీ , 2డి ఎకో పరీక్షలు చేసినప్పుడు ఆమె గుండె యొక్క పనితీరు చాలా మందగించినట్టు వైద్యులు గుర్తించారు , అంతేకాకుండా తనకు ఇదివరకే తీవ్రమైన గుండెపోటు వచ్చిందా ? అనే సందేహం కూడా వైద్యబృందం వారికి వచ్చింది. దీని గురించి తనను అడగగా తనకు కానీ, తన కుటుంబ సభ్యులలో కానీ గుండెపోటు వంటివి ఎవరికీ రాలేదని తెలిపారు. వైద్యులు ఆమెకు కరోనరీ ఆంజియోగ్రఫీ చేయాలని సూచించారు.

మెడికవర్ హాస్పిటల్స్ ఆరిలోవ లో కరోనరీ ఆంజియోగ్రఫీ చేయగా ఆమెకు అత్యంత అరుదైన గుండె ధమని సంభందిత వ్యాధి ఉందని గుర్తించారు. ఇది 3 లక్షల మందిలో కేవలం ఒక్కరికే ఉంటుంది.

ఈ వ్యాధి పుట్టుకతో వస్తుంది , ఇలా పుట్టిన పిల్లలకి వెంటనే గుండెపోటు రావడం వలన చనిపోతారు , కేవలం అతికొద్ది అదృష్టవంతులు మాత్రమే జీవించగలరు.

చీఫ్ కార్డియాలజిస్ట్ ,డైరెక్టర్ (క్యాత్ ల్యాబ్ ), డాక్టర్ హేమంత్ కుమార్ బెహెర, కరుణాకర్ పాడి (డైరెక్టర్-సి.వి.టి.ఎస్), మాట్లాడుతూ, ఆమెకు గుండె పనితీరుని మెరుగుపరిచే మందులతో పాటు , సర్జరీ ని సూచించారు. ఆమెకు, వారి కుటుంబ సభ్యులకు వ్యాధి గురించి పూర్తిగా అవగాహన కల్పించగా, చివరకు వాళ్ళు సర్జరీకి అంగీకరించారు. ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా గుండె ధమనికి బైపాస్ చేయడం జరిగింది. కార్డియాలజీ వైద్యులు,అనస్తేషియా వైద్యులు, నిష్ణాతులైన మెడికల్ మరియు నర్సింగ్ సిబ్బంది చొరవతో ఆమె తొందరగా కోలుకున్నారు , ఇప్పుడు డిశ్చార్జ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

# శ్రీ శ్రీ నూకాలమ్మ మహోత్సవాలు కరపత్రం విడుదల చేసిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ వారి మహోత్సవాలు ఏప్రిల్ 10 వ తేదీ నుండి 13వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు చేతుల మీద మహోత్సవాల కరపత్రం విడుదల చేసారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాసుపల్లి.ఎల్లాజీ రావు (రంగ) కార్యదర్శి అప్పికొండ.అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చెర్ల.హరి, ఆర్గనైజర్ కార్యదర్శి డింగి.దుర్గరెడ్డి,కోఆర్డినేటర్ కొండ్రు. రామసురప్పడు, సభ్యులు , కె.నాగేంద్ర,,చెల్లూరి గౌరి నాయుడు, గుండాసు.మధునాయుడు ,రాంభుక్త. ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ వడ్లపూడి లో సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన



గాజువాక: వడ్లపూడి 87 వ వార్డు కనితి జడ్పీహెచ్ హైస్కూల్ లో ప్రధానమంత్రి డిజిటల్ సక్షత్ర యోజన పథకం కింద ప్రతి ఒక్కరికి స్మార్ట్ ఫోన్ అవగాహన ఉండాలనే సంకల్పంతో సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరికి ఆండ్రాయిడ్ ఆప్స్ మీద అవగాహన ఉండాలని పి ఎం జి దిశ (సి ఎస్ సి) ప్రతినిధి చదరం తులసీరామ్ బుధవారం స్థానిక కణితి జడ్పీహెచ్ హైస్కూల్ లో పిల్లలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం పది రోజుల పాటు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి అనంతరం వాళ్లకి ఆన్లైన్ ఎక్సమ్ నిర్వహించి ఉత్తీర్ణత అయిన వాళ్లకి కేంద్ర ప్రభుత్వం వారిచే ధ్రువ పత్రం ఇవ్వబడునని తెలిపారు. జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలకి ఇది చాలా అవసరమైన సబ్జెక్ట్ అని ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్స్ మీదే పిల్లలు ఎక్కువ టైమ్ స్పెండ్ చేయడం జరుగుతుంది కావున స్మార్ట్ ఫోన్ మీద పూర్తి అవగాహన ఇవ్వడం అన్నది చాలా మంచి కార్యక్రమం అని ఆయన కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సి ఎస్ సి ప్రోగ్రాం ద్వారా మాకు అందించినందుకు స్కూల్ యాజమాన్యం తరపున సి ఎస్ సి టీమ్ ప్రతినిధి తులసి రామ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్టాప్, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## మాస్కు రక్షణ కవచంలా పనిచేస్తుంది

శ్రీకాకుళం : మాస్కు రక్షణ కవచంలా పనిచేస్తుందని మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ ఎం.కిరణ్ కుమార్ తెలిపారు. కోవిడ్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురు వారం మహిళా సంఘాలతో మెప్మా, డి.ఆర్.డి.ఏ సంయుక్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. జిల్లాలో అన్ని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలో కోవిడ్-19 పై సమావేశములు ఏర్పాటు చేసి వాక్సినేషన్ పై అవగాహన కల్పించారు.

# చారిటీ ట్రస్ట్ సభ్యులు నారాయణ రావుకు గుమ్మ గ్రామస్తులు కృతజ్ఞతలు



అనంతగిరి : మండలంలోని గుమ్మ గ్రామానికి చెందిన గిరిజన బాలింత వెలగ సుమిత్ర( 35) మార్చి 12వ తేదీన అరకు వేలీ ఏరియా ఆసుపత్రిలో అనారోగ్యంతో బాదపడుతూ మరణించింది, చనిపోయిన సుమిత్రకు పుట్టిన చిన్న ఆడపిల్ల కు పాలడబ్బాలు,బట్టలు,సబ్బులు, పౌడర్లు అరకు గ్రామనికి చెందిన చారిటీ ట్రస్టి సభ్యులు యన్. నారాయణరావు ( లైఫ్ లైన్ హెల్త్ కేర్ అరకు)సీపీఎం రాష్ట్రాకమిటి సభ్యులు కిల్లోసురేంద్ర అనంతగిరి మండల సీపీఎం జడ్పీటీసీ అభ్యర్థి డి.గంగరాజు చేతులు మీదుగా చనిపోయిన కుటుంబీకులకు ఈరోజు అనంతగిరి గుమ్మగ్రామంలో అందించడం జరిగింది, చనిపోయిన బాలింతకు పుట్టిన చిన్నపాపకు ఉచితంగ పాలడబ్బాలు ,బట్టలు,సబ్బులు పౌడర్లు అందించి సహకరించిన ట్రస్టీకి గుమ్మ గ్రామస్తులు. కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు జి.పూర్ణచంద్ గ్రామ పెద్దలు గ్రామ ఏ,యన్ మ్,, శాంతి.అంగన్ వాడి.ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ సత్కరించిన కె కె రాజు...
ఇటీవలే జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల పలువార్డులలో ప్రచారం నిర్వహించి గెలుపుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ను వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు బుదవారం సత్కరించారు ఆయనతో పాటుగా గెలుపొందిన కార్పొరేటర్ లు సాలువతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందజేశారు.

## గీతం వైద్య కళాశాల ఆధ్వర్యంలో టిబిపై అవగాహన



సాగర్‌నగర్ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల ఆధ్వర్యంలో స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్షయ వ్యాధి (టిబి) పై స్థానిక పెదజాలరపేట ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన గీతం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 4000 మంది క్షయ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రాధమికంగా టిబి లక్షణాలను గుర్తించి చికిత్స ప్రారంభిస్తే ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా గీతం వైద్యులు క్షయ వ్యాధికి గురైన వారిలో కనిపించే లక్షణాలు, కారకాలు, చికిత్స జరిగే విధానంపై స్థానికలకు అవగాహన కల్పించారు. వైద్య విద్యార్ధులకు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించారు. విజేతలకు గీతం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులను అందించారు. కార్యక్రమంలో గీతం వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగం (కమ్యూనిటీ మెడిసిన్) అధిపతి డాక్టర్ నాగమణి, వైద్య నిపుణులు డాక్టర్ ఛైతన్య, డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాసులిస్తే గాని చెత్త తరలించరా...?



విశాఖపట్నం : జీవీఎంసీ 26 వ వార్డు పారిశుద్య కార్మికులు చెత్త సేకరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఉత్తర నియోజక పరిధి అక్కయ్యపాలెం కూడలి ప్రధాన రహదారి వద్ద నున్న హజ్రత్ తాజ్ భాగ్ ఆశ్రమం మస్జిద్ ఆవరణలో ఉన్న వ్యర్ధాలను శానిటేషన్ సిబ్బంది సేకరించకపోవడంతో గురువారం మస్జిద్ ఆవరణలో ఉన్న వ్యర్ధాలను కుక్కలు చిందర వందర చేసాయి .దింతో తీవ్ర దుర్వాసనతో అటుగా రాకపోకలు సాగిస్తున్న పాదచారులతో పాటుగా ఆశ్రమానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. జీవీఎంసీ శానిటేషన్ సిబ్బందికి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన స్పందించడం లేదని మస్జిద్ కమిటీ సభ్యులు వాపోతున్నారు. పారిశుద్య కార్మికులకు చెత్త తరలించ మని కోరితే కాసులివ్వనిదే తరలించడం కుదరదని చెప్పడం కొసమెరుపు ఇప్పటికైన జీవీఎంసీ అదికారులు స్పందించి వార్డు శానిటేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకుని మస్జిద్ ఆవరణలో ఉన్న వ్యర్ధాలను తొలిగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



50 వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ జీవీఎంసీ కమీషనర్ సృజనని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 50 వ వార్డ్ పరిధిలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించి త్వరితగతిన పురయ్యే లా చూడాలని అలాగే వార్డ్ లో వున్న పలు సమస్యలను కమిషనర్ గారి దృష్టిలో పెట్టడం జరిగింది.



విశాఖ మహానగరపాలక సంస్థ జీవియంసి కమీషనర్ ను కలిసిన కె.చిన్నా
విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు సారధ్యంలో గురువారం జీవీఎంసీ కమిషనర్ జి. సృజన ని కార్యాలయంలో పూష్పగుచ్చంతో ఇచ్చి మార్యదపూర్వకంగా విశాఖ జిల్లా పార్లమెంట్ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ కె.చిన్నా కలిశారు.

## రోడ్ సేఫ్టీ వాహన డ్రైవర్లకు డిఎస్పి క్లాస్



కంచరపాలెం : రహదారి వివిద సమస్యత్మక కూడళ్ల వద్ద విదులు నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ వాహన డ్రైవర్లకు కమిషనరేట్ డిఎస్పి బంగారు పాప క్లాస్ తీసుకున్నారు. ఈమేరకు జాతీయ రహదారి సమస్యత్మక కూడళ్ల వద్ద గురువారం ఆమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో ఉత్తర నియోజక వర్గం పరిధి పంజాబ్ హెూటల్ కూడలి సిగ్నల్ పాయింట్ వద్ద రోడ్ సేఫ్టీ వాహనం లేకపోవడాన్ని గుర్తించిన ఆమే సేవ మార్గంలో రోడ్ సేఫ్టీ వాహనం ఉండటంపై డ్రైవర్ ను ప్రశ్నించారు . ఇకపై సమస్యత్మక కూడళ్ల వద్ద , సిగ్నల్ పాయింట్స్ సమీపంలో రోడ్ సేఫ్టీ వాహనాలు ఉండాలని లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన జీడి తోటలు



గొలుగొండ : గొలుగొండ మండలం పాత మల్లంపేట శివారు కొత్తపాలెం గ్రామ పరిధిలో గిరిజనులకు చెందిన జీడి తోటలు బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయి. ఫలసాయం వస్తున్న సమయంలో అగ్ని ప్రమాదం జరగడం వల్ల ఈ ఏడాది ఆదాయాన్ని తాము కోల్పోయామని బాధిత గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంపదను సృష్టించే ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చెయ్యడం దారుణం

**- కార్మిక చట్టాల మార్పుతో నిరుద్యోగం ఉద్యోగ భద్రత కు ముప్పు - ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ**



గాజువాక: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 42 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శిబిరాన్ని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ కె. సత్యనారాయణ రావు, సభ్యులు కొమ్మినేని శ్రీనివాస్ తదితరులు గురువారం ప్రారంభించారు. దీనిలో విశాఖ స్టీల్ ప్లాంట్ లోని ఎస్ ఎం ఎస్ - 1 విభాగం నుంచి కార్యకర్తలు, అధికారులు అధికసంఖ్య లో పాల్గొన్నరు. అనంతరం వీరినుద్దేశించి మాట్లాడుతూ ఈ ఉద్యమానికి మద్దతుగా రేపు జరిగే బందులో ప్రత్యక్షంగా పాల్గొంటామని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసే కార్మిక చట్టాల మార్పుతో దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరగటంతో పాటు ఉపాధి భద్రత కొరవడి వారి జీవనప్రమాణాలు ఒడుదుడుకులు ఎదుర్కొనే పరిస్థితులు వస్తాయని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా దేశసంపదను సృష్టించే ప్రభుత్వ రంగాన్ని మరింత నిసిగ్గుగా అమ్మకానికి పెట్టారని వారు తీవ్రంగా విమర్శించారు. ఆ విధానాలపై పోరాటం చేయడం ద్వారానే మన దేశసంపదను కాపాడుకోవడానికి సాధ్యం అవుతుందని తద్వారా మన హక్కులను హరించే కార్పొరేట్ వ్యవస్థ పై స్పష్టమైన వైఖరితో మన పోరాటం ఆదిశగా నడవాలని వారు తెలిపారు. ఆదిశగా నడిపించే విధంగా పోరాట కమిటీ పిలుపులో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ శ్రీ గంధం వెంకట్రావు, కె. సత్యనారాయణ రావు, సభ్యులు కొమ్మినేని శ్రీనివాస్, రాములనాయుడు, బి. అప్పారావు తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఎగ్జిబిషన్ అండ్ ఎన్విరాన్మెంట్ ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ




విశాఖపట్నం : స్మార్ట్ ఎగ్జిబిషన్ అండ్ ఎన్విరాన్మెంట్ ఎగ్జిబిషన్ కు ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ వేదికవు తోంది. ఏప్రిల్ 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న ఈ ప్రదర్శనకు సంబంధించిన ఇంగ్లీష్ పోస్టర్ ను ఏ యు సెనేట్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి విడుదల చేయగా, తెలుగు పోస్టర్ ను ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు విడుదల చేశారు.

ఈ ప్రదర్శనలో సీడ్ ఎక్స్పోకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు తోపాటు వినియోగదారులకు అవసరమైన వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు అడ్ల సుభాష్ వివరించారు. ఆరుష్ గ్రూప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏ యు ఉపకులపతి ప్రసాద్ రెడ్డి కోరారు. అదేవిధంగా సదస్సులో ఏర్పాటు చేస్తున్న ఈ హెల్త్, ఈ కామర్స్, ఈ ఏడుకేషన్ ప్రదర్శనను తిలకించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.

ప్రస్తుత విపత్తకర పరిస్థితులను ఎదుర్కొం టున్న వ్యాపారవేత్తలకు, వ్యవసాయదారులకు ,ఉద్యోగం లేజ్ ఎటువంటి విధానానికి వెళ్లాలో తెలియని యువత కు నాణ్యమైన ఉత్పత్తులు అందించే సంస్థలకు అందంగా ఈ ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ కె.సమంత పాల్గొన్నారు.

## శభాష్ సిరపురపు బండారు

- మొదటి సారిగా బిసి కాలనీకి అమ్మవారి ఘటాలు - కృతజ్ఞతలు తెలిపిన బిసి కాలనీ ప్రజలు



పరవాడ : పరవాడ ప్రజలు ఇలవేల్పు, కోర్కెలు తీర్చేకల్పవెల్లి అయినటువంటి శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి ఘటాలు ప్రతిఏటా పరవాడ ఊరులోనే తిరగడము అనవాయితీ.. కాని ఈసంవత్సరము మొట్ట మొదటీసారిగా పరవాడ బిసికాలనీలో నూతన సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు వైస్ సర్పంచ్ బండారు రామారావు అద్వర్యంలో ఇంటింటికి పైడిమాంబ అమ్మవారి ఘటాలును తిప్పి శభాష్ అనిపించుకున్నారు.

ఎంతో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఘటాలు బిసికాలనీ పురవీదుల్లో తిరగడము పట్ల పలువురు హర్షం వ్యక్తము చేసారు.ఇంతటి చక్కటి కార్యక్రమానికి శ్రీకారము చుట్టీన సర్పంచ్ సిరపురపు అప్పలనా యుడుకు వైస్ సర్పంచ్ బండారు రామారావు పరవాడ బిసి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో 14వ వార్డు మెంబర్ సిరపురపు రాజేష్ ,శ్రీను,అనిల్ మరియు బండారు యువసేన సభ్యులు తథితర్లు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్య లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసినా ఎస్టి కమిషన్ ఎడి



పాడేరు : స్థానిక శాసన సభ్యురాలు కె. భాగ్యలక్ష్మి జాతీయ ఎస్టి కమిషన్ సహాయ సంచాలకులు డా.వి. అశోక్ వర్ధన్ గురువారం ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్టి కమిషనర్ గిరిజన సమస్య పరిష్కారానికి అందిస్తున్న సేవలను ఆయన వివ రించారు. రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి గిరిజనులకు గిరిజన హక్కుల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించి గిరిజనులకు తగిన న్యాయం చేయాలని కో రారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీపై కమిషన్ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామ సచివాలయం లో హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పాడేరు హార్టికల్చర్ ఓకే సబ్జెక్టుగా బి ఎస్ సి చేసిన అభ్యర్థులకు అదేవిధంగా హార్టికల్చర్ లో డిప్లమా చేసినవారికి హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అవకాశం కల్పించే విధంగా ఎస్టి కమిషన్ చర్యలు చేపట్టాలన్నారు. ఐటిడిఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గిరిజన కార్యాలయంలో 12 మంది డిప్యూటీ తహశీల్దార్లు ఉండాలని వారందరినీ డిప్యూటేషన్ పై మైదాన ప్రాంతంలో నియమించడం వలన గిరిజనులకు సరైన సేవలు అందించడం లేదని పూర్తిస్థాయిలో ఏజెన్సీలో నియమించేలా కృషిచేయాలని సూచిం చారు.

ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్. రజిని గారు పాల్గొన్నారు,

# విజయభాను

## సంపాదకీయం

### సుస్థిరాభివృద్ధికి హరితోద్యమం

వాతావరణ మార్పును అరికట్టడం, జీవ వైవిధ్యాన్నికాపాడటంతోపాటు అడవులు పలురకాల వస్తు సేవలను అందిస్తాయి. కానీ, ఇటీవలి కాలంలో అడవుల విధ్వంసం సాగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 10 మిలియన్ హెక్టార్ల అడవులు అంతరిస్తున్నాయి. 160 కోట్ల మంది ప్రజలపై ఈ ప్రభావం పడుతున్నది. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ మన దేశంలో అభివృద్ధి పనుల పేర 5.7మిలియన్ హెక్టార్ల అడవులను కోల్పోయాం. వివిధ మానవ కార్యకలాపాల వల్ల 40శాతం అడవులను కోల్పోయాం.దీనివల్ల అనేక జీవజాతులు అంతరించటమే కాకుండావస్తు సేవలను కోల్పోతున్నాం. వాతావరణంవేడెక్కుతున్నది. ఈ నేపథ్యంలో అడవుల సంరక్షణకు,పునరుద్ధరణకు ఐక్యరాజ్యసమితి 2021-30నిపర్యావరణ పునరుద్ధరణ దశాబ్దంగా ప్రకటించింది.

ప్యారిస్ ఒప్పందం ప్రకారం.. 2030 నాటికి 95 మిలియన్ల హెక్టార్లమేర అడవులను విస్తరించటానికి మన దేశం హామీ ఇచ్చింది. అడవుల పరిరక్షణ, పునరుద్ధరణలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నది. 2014లో రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి చేపడుతున్న చర్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. రాష్ట్రప్రభుత్వ చర్యల్లో హరితహారం ప్రధానమైనది. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక నాయకత్వం, ముందుచూపు, నిబద్ధత మూలంగా ఈ కార్యక్రమం 2015లో ప్రారంభమైంది. రాష్ట్రంలోని అడవుల విస్తీర్ణం ఇప్పుడు 24శాతం ఉండగా, దీన్ని 33శాతానికి పెంచడం హరితహారం లక్ష్యం.

అడవులు అంతరించకుండా జాగ్రత్తలు తీసుకోవటంతోపాటు, క్షీణించిన అడవులను పునరుద్ధరించటం హరితహారం కార్యక్రమంలో భాగం. ప్రభుత్వ విభాగాలతోపాటు భిన్న వర్గాల భాగస్వామ్యం మూలంగా 210. 85 కోట్ల మొక్కలు నాటడం జరిగింది. 2019-20లో 38.17 కోట్ల మొలకలను నాటడం దేశంలోనే అత్యధికం. దీనిని కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించింది. మొక్కలు పాతి, నగర అడవులను సంరక్షించటంలో జీహెచ్ఎంసీ చేస్తున్న కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ, ఆర్బర్ డే ఫౌండేషన్ హైదరాబాద్‌ను ప్రపంచ వృక్ష నగరాలలో ఒకటిగా గుర్తించాయి.

క్షీణిస్తున్న అడవులను సంరక్షించటానికి రాష్ట్రప్రభుత్వం జంగల్ బచావో-జంగల్ బడావో కార్యక్రమాన్ని చేపట్టింది.ఇది ప్రకృతి ఆధార పరిష్కార విధానానికి అనుగుణమైన పథకం. 'కాంపా' నిధులతో స్థానిక పరిస్థితులకు అనుగుణమైన వ్యూహాలు చేపట్టడం ద్వారా 3.90లక్షల ఎకరాలలో అటవీ భూముల పునరుద్ధరణ జరిగింది. జంగల్ బడావో పథకం కింద అటవీ ప్రాంతాలు కానిచోట్ల భారీ ఎత్తున మొక్కలు నాటారు. ఈ విధంగా నగర ప్రాంతాల్లో అటవీ క్షేత్రాలు ఏర్పడ్డాయి. నగరవాసులు ప్రకృతి సేవలు పొందుతున్నారు. నగరం లోపల, శివారులో 71వేల హెక్టార్ల మేర

238 అటవీ బ్లాక్‌లను వృద్ధి చేస్తున్నారు. 35 నగర అటవీ క్షేత్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. 70 అటవీ బ్లాకులను వృద్ధి చేసి సంరక్షిస్తున్నారు. మానవ కార్యకలాపాల వల్ల ఇవి దెబ్బతినకుండా పరిరక్షణ చర్యలు తీసుకున్నారు. హరితహారం పథకం కింద చేపడుతున్న వివిధ రకాలకార్యక్రమాలు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధిలక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి.

ప్రకృతి వ్యవస్థలను సుస్థిరాభివృద్ధి కోసం వినియోగించుకోవటం, అడవుల క్షీణతను అరికట్టడం, జీవవైవిధ్యం దెబ్బతినకుండా నిరోధించటం మొదలైనవి ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు. విప్లవాత్మకమైన విధాన మార్పులు, హరితహారం కార్యక్రమం మూలంగా పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ మొదలైన ఆశించిన ఫలితాలు నెరవేరుతాయి. ఈ కార్యక్రమాన్ని మరింత భారీ ఎత్తున చేపట్టే ముందు- అడవులపై ఆధారపడే సామాజిక వర్గాల భాగస్వామ్యం, ఆయా వర్గాలకు ప్రోత్సాహకాలు ఇవ్వటం, భిన్న శాఖల మధ్య సహకారం, శాస్త్రీయ పునరుద్ధరణ చర్యలు మొదలైన అంశాలను సమీక్షించుకోవాల్సి ఉంది.

## కొండకోనల్లో ఉన్న అరకు పార్లమెంట్ ప్రాంతానికి నెట్‌వర్క్ కనెక్టివిటీ కల్పించాలి

### - లోక్‌సభలో కోరిన ఎంపి మాధవి




కొయ్యూరు : కొండ కోనలతో ఉన్న అరకు పార్లమెంట్ ప్రాంతానికి నెట్‌వర్క్, బ్రాడ్‌బాండ్ కనెక్టివిటి కల్పించాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి లోక్‌సభలో కోరారు. నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న అరకు పార్లమెంట్ ప్రాంతంలో నేటికీ కేవలం 20 శాతం గ్రామాల్లో మాత్రమే మొబైల్ నెట్‌వర్క్ సౌకర్యాలు కలిగి ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాలు, సేవలన్నీ గ్రామాల్లోనే ప్రజలకు చేరువయ్యేలా ఆలోచనతో గ్రామ సచివాలయాలు తీసుకురావడం జరిగిందాన్ని తద్వారా ప్రజలకు అక్కడికక్కడే 30 రోజులలో వారికి కావాల్సిన సర్టిఫికెట్స్ లేదా ఏ ఇతర సమాచారమైనా అక్కడే లభ్యమవుతుందన్నారు. కానీ అరకు పార్లమెంట్ ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలు లేక గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందవలసిన సమాచారం లేదా పొందవలసిన పథకాలు నెట్‌వర్క్ సమస్యల వల్ల ఆలస్యం అవుతుందని తెలియజేశారు. కావున ఈ సమస్యను అధిగమించడానికి అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి మొబైల్ నెట్‌వర్క్ సదుపాయం కల్పించవలసిందిగా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారికి లోక్ సభ ద్వారా తెలియపరిచారు. అదేవిధంగా నేటికీ అరకు ఎంపీ గారి స్వగ్రామంలో కూడా మొబైల్ నెట్‌వర్క్ సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని విచారం వ్యక్తం చేశారు.

## ప్రాదేశిక ఎన్నికల్లో వైసిపి విజయఢంకా మోగడం ఖాయం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



మాకవరపాలెం : ప్రాదేశిక ఎన్నికల్లో వైసిపి విజయఢంకా మోగడం ఖాయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం మాకవరపాలెం మండలంలో పర్యటించి ఎంపిటిసి అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి జెండా ఎగరాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు జరిగిన పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టారన్నారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసిపికి విజయం అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, నాయకులు పెట్ల భద్రాచలం, రుత్తల సర్వం, వాసు, వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసి అభ్యర్థులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### -రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్



శ్రీకాకుళం : శాంత కళ్యాణ్ అనురాగ నిలయంలోని పిల్లలందరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం స్థానిక అర్ అండ్ బి బంగ్లా లోని రెడ్ క్రాస్ శాంత కళ్యాణ్ అనురాగ్ నిలయంలో పిల్లలందరికీ బిస్కెట్లు, పండ్లు, ఫ్రూటీలను ఛైర్మన్ పంచిపెట్టారు. అనంతరం పిల్లలతో ముచ్చటించిన ఆయన శాంత కళ్యాణ్ అనురాగ నిలయంలోని విద్యార్థులను మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు, పిల్లలందరికీ తన ఆశీస్సులని, విద్యార్థులకు ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. అనంతరం అనురాగ్ నిలయంలోని ఓల్డేజ్ హోమ్ లోని వృద్ధులను కలిసి వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్, శాంత కళ్యాణ్ అనురాగ్ నిలయం కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ఇబ్బందే

ఉన్నత చదువులు చదివేము-ఫలితం అంతంతే...?
కొందరు వరకే ఫలితం ఇంతంతే...
కమ్మరి శాల్లో సమ్మెట్టేద్దామంటే... పనిలేదు
మోపులు మోస్తామంటే... చేతారపని కరువే...
'కబలం' రెండు పూటలు కలిమేది?
సవ్యంగ పాలన విధానం విధులేవి?
ఓటులు రాజ్యం వ్యాపారం
ఆకాశం తాకిన ధరలే...
చూద్దాం ఎన్నాళ్ళో - బతికి నన్నాళ్ళు...
మారేదంది- ముందుంది
ఆ... జనాలతో నడుస్తుంది
సుభిక్ష పాలన అంటుంది
మత్తుకు (నిసానీరు) అలవాటు - కొందరంటు
అనారోగ్యాలుతో వారంటు- మందులు మింగుట కర్మంటు
శాస్త్రవేత్తలు విజ్ఞాననం - ఎన్నెన్నో విధాలు
ప్రపంచానికే వెలుగులు - వారి మార్గాలు
దేవతలంత ఎప్పుడు భారత పుడిమిన అడుగులు పెడతారు
భారత భూమికి మోక్షం పడుతుందంటాము
అమ్మ, నాన్న మాటలు తగ్గి
మమ్మీ, డాడి మాటలు పెరిగి
మాట, మాట ఫలుకులకు
ఆంగ్ల పదాలే జోరంటు
ఇదేమి తంటా...
మన తెలుగుభాష పోతుంది మన యింట

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : త్రయోదశి తె. 4.27<br>మఘ రా. 7.38 వ.తె.3.26ల 5.00 | శుక్రవారం<br>26-03-2021 |
|---|---|

**మేషం:** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **వృషభం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం** : బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం** : సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. **కన్య** : మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. **తుల** : ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. **వృశ్చికం** : నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వా సంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. **ధనుస్సు** : ంవ్యాపారాల్లో పోటీని తట్టు కుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం** : స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లబి స్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం** : వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపుతుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గాల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసుకునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవమానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు.

సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చెప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది.

అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు.

యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

# మండల సచివాలయ కార్యదర్శిల సంఘం ఎన్నిక

## అధ్యక్షునిగా ప్రసన్న , కార్యదర్శిగామురళి






పరవాడ : పరవాడ మండల సచివాలయ కార్యదర్శిలసర్వసభ్యసమావేశమూ జరిగింది. దీంట్లోబాగంగా నూతన మండల కార్యదర్శిల సంఘం అద్యక్షునిగా యస్ ప్రసన్నకుమార్,సెక్రృటరీగా మురళీదర్ పట్నాయక్ , కోశాదికారిగా ఎన్ .రమేష్ సభ్యురాలుగా కుమారి నిహరికను ఎన్నుకున్నారు. అనంతరము అద్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లడుతూ కార్యదర్శిల సంక్షేమానికి కృషిచేస్తానుఅని తెలిపారు. మండలములో గల కార్యదర్శిలుకు ఎటువంటి కష్టమోచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలములోగల కార్యదర్శిలు తథితర్లు పాల్గోన్నారు.

# నగర మేయర్ కు ప్రముఖుల అభినందనలు



విశాఖపట్నం : నగర మేయర్ జి హరి వెంకట కుమారిని విశాఖకు చెందిన పలువురు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ కార్యవర్గ సభ్యులు భరణికాన రామారావు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి వి ఆర్ కృష్ణ రాజు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి,ఎన్రిచ్ సంస్థ వ్యవస్థాపకులు మానాపురం తిలక్ పట్నాయక్,ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్యామ్ చౌదరి తదితరులు మేయర్ నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ నగరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కార్యాచరణ రూపొందించాలని విన్నవించారు. విశాఖ నగర వాసులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కౌన్సిల్లో చర్చించి తగు నిర్ణయాలు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఓవరాల్ చాంపియన్ షిప్




ఆంధ్రా యూనివర్సిటీ : ఆంధ్రా యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో భారత్ షోటో గొజుర్యూ గొజుర్యూ కరాటే అసోసియేషన్ నుండి 100 మంది కరాటే ఫైటర్స్ పాల్గొని ఓవరాల్ చాంపియన్ షిప్ గెలిపొందునట్లు ఆ సంస్థ ఆలిండియా ఫౌండర్ టెక్నికల్ డైరెక్టర్ & కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ షిహాన్ అమరపిని శ్రీనివాసరావు తెలియజేశారు.

ఆంధ్రా షోటోకాన్ సంస్థ నిర్వహించిన ఈ పోటీలలో 400 మంది పాల్గొనగా భారత్ షోటో గొజుర్యూ నుండి కటా కుమిటే అన్ని విభాగాల్లో పాల్గొని స్వర్ణ రజత కాంస్య పధకాలను అధికంగా కైవసం చేసుకోని అసోసియేషన్ కు ఓవరాల్ చాంపియన్ లో ప్రథమ స్థానాన్ని సాధించారు.


**ఈ చాంపియన్ షిప్ లో గెలిపొందిన విజేతలు**

బాలుర విభాగంలో ఏ ఆర్యా గోల్డ్ మెడల్, ఎం బాలు సిల్వర్ మెడల్, ఏ గణేష్ కుమార్ సిల్వర్ మెడల్, రామోజీ రావు సిల్వర్ మెడల్, ఆర్ హేమంత్ సిల్వర్ మెడల్, టి చరణ్ బ్రాంజ్ మెడల్, బి శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, ప్రసాద్ బ్రాంజ్ మెడల్, షేక్ దిల్వర్ బ్రాంజ్ మెడల్, రొంగలి హేమంత్ కుమార్ బ్రాంజ్ మెడల్, బాలికల విభాగంలో ఏ ప్రసన్నా గోల్ మెడల్, ప్రితీ మాధురి గోల్డ్ మెడల్, జి జాహ్నవి సిల్వర్ మెడల్, ఏ శిరివర్షిని పార్వతి సిల్వర్ మెడల్, జీ హసితా సిల్వర్ మెడల్, ఈ మౌనిక సిల్వర్ మెడల్, ఈ శశికళ సిల్వర్ మెడల్, దిలీష్యా సిల్వర్ మెడల్, మెర్సీ జెస్సికా సిల్వర్ మెడల్, కైవసం చేసుకున్నారు. భారత్ షోటో గొజుర్యూ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో గెలుపొందిన విజేతలకు ఏర్పాటు చేసిన అభినందన సభలో స్థానిక 66వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ పాల్గొని విజేతలను మరియు ఇన్స్ట్రక్టర్ లను ప్రత్యేకంగా అభినందించారు, ఆయన మాట్లాడుతూ భారత్ షోటో గొజుర్యూ సంస్థ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు, సంస్థ చైర్మన్ మల్లా సూర్యారావు , శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ మహేష్ బాబు , ఎం చందీప్ కుమార్ పాల్గొని అభినందించారు.

అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇన్స్టక్టర్ సెన్సాయ్ కట్టమూరి బాలభాను, ఇన్స్ట్రక్టర్ సెన్సాయ్ అమరపిని నరేంద్ర హర్ష, కరాటే అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం ఆర్గనైజింగ్ సెక్రటరీ సెన్సాయ్ వాసుపల్లి శ్రీహరి, సెన్సాయ్ గణేష్ మహరాణా, సెన్సాయ్ మల్లా సుదాకర్, సెన్సాయ్ అమరపిని సాయి మనోహర్, సెన్సాయ్ బాబ్జీ, సెన్సాయ్ కోరాడ రాజు, సెన్సాయ్ జగదీష్, సెన్సాయ్ లంకే అప్పలరాము, శివ, పవన్, చందూ, గౌతమ్, శ్రీను తదితరులు పాల్గొని ఈ చాంపియన్ షిప్ లో రిఫరీలు జడ్జీలుగా మరియు ఆర్గనైజర్సగా వ్యవహరించారు.

# వివేకానంద సంస్థ సేవలు ప్రశంసనీయం

ద్రోణంరాజు శ్రీ వాత్సవ




విశాఖపట్నం : వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ.. సేవలు ప్రశంసనీయమని.. ప్రముఖ సంఘ సేవకులు, ద్రోణంరాజు శ్రీనివాస్ తనయులు ద్రోణంరాజు శ్రీవాస్తవ కొనియాడారు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో..ప్రచండ భానుడి భగభగల నుంచి బాటసారులు కాస్త ఉపశమనం పొందడం కోసం. వివేకానంద సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది.. ద్రోణంరాజు శ్రీత్సవ చలివేంద్రాన్ని ప్రారంభించారు.. బాటసారులకు.. రాగిజావ, మజ్జిగ, యువి ద్వారా శుభ్రపరచిన తాగునీరు, మానవ్కలను..ఆయన చేతుల మీదుగా అందజేశారు. వృద్ధులకు, నిరుపేద మహిళలకు చీరలు అందజేశారు. ప్రముఖ సంఘ సేవకులు, ఎన్. ఎస్. ఆర్. ఇండస్ట్రీస్ అధినేత ఎన్.శ్రీనివాస్ రెడ్డి చలివేంద్రం నిర్వహణ నిమిత్తం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. రూ.40వేల చెక్కును ద్రోణంరాజు శ్రీవాత్సవ చేతులమీదుగా సంస్థకు అందజేశారు.. ఆయనకు సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, కార్మికులకు బాటసారులకు.. యువి ద్వారా శుభ్రపరిచిన తాగునీరును..బాటిల్స్ లో ఇవ్వడం జరుగుతుందని.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలియజేశారు. ప్రముఖ సంఘ సేవకులు కొణతాల శ్రీనివాస్, శీరం శ్రీనివాస్, డి. ఎస్. అగర్వాల్, కంటుముచ్చు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- కలెక్టరేట్ వద్ద ఏపిడబ్ల్యుజేఎఫ్ ధర్నా - మద్దతు పలికిన వామపక్షాలు, పౌరసంఘాలు**

**- కలెక్టర్‌కు వినతిపత్రం**



శ్రీకాకుళం : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి బవిరి కృష్ణమూర్తి, సిపిఎంయుఐ జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అక్రిడేటషన్ల మంజూరులో జాప్యం చేయడం తగదన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న వర్గాలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. తాంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాకు ప్రముఖమైన స్థానం ఉన్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యధోరణి అవలంభించడం మంచిపద్ధతి కాదని, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితికి దారితీయడం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఏపిడబ్బుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్ మాత్రమే ఉందని, గత ఏడాది డిసెంబర్ నెలాఖరు వరకు రెన్యూవల్ చేసినా మూడు నెలలుగా అక్రిడేషన్లు లేకుండా జర్నలిస్టులు ఉన్నారన్నారు. జర్నలిస్పులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు రూ.25 వేలు చెల్లించాలన్నారు. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కరోనా కాలంలో కొందరు జర్నలిస్టులకు ఉద్యోగాలు తొలగిస్తే ఏపీడబ్ల్యుజేఎఫ్ సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చిన్న మధ్యతరగతి పత్రికలకు పెండింగ్‌లో ఎంప్యానల్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ప్రజాశక్తి బ్రాంచ్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రోడ్డెక్కి ఆందోళన చేసే పరిస్థితి పాలకులేే కారణమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపిడబ్యుజేఎఫ్ జిల్లా కార్యదర్శి జి.లక్ష్మణరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టా చంద్రపతిరావు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంజి ఎజ్రా, జర్నలిస్టు జేఏసీ నేతలు ఎస్.జోగినాయుడు, సి.హెచ్.నాగభూషణరావు, టెంక శ్రీను, ఎం.ఏ.వి.సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో ఏపిడబ్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తోట భీమారావు, జిల్లా ప్రతినిధులు క.శివశంకర్, బుజ్జిబాబు, శ్యాంసుందర్, తిర్లంగి రామకృష్ణ, ఎస్.విజయకుమార్, బి.విజయ్‌కుమార్, టి.ప్రవీణ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, శంకరరావు, బి.కిరణ్‌కుమార్, కె.మధుసూదనరావు, కె.శ్రీనివా సరావు, పి.శ్రీనివాసరావు, ఎ.కృష్ణ టి.కిషోర్, బి.సింహాచలం, ఆర్.ప్రకాశరావు, ఎ.సోమశేఖర్, అన్నెపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ జె.నివాస్‌కు కలెక్టరేట్‌లో ఏపిడబ్బుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టి.భీమారావు, జిల్లా కార్యదర్శి జి.లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.రమణ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

# రేషన్ డీలర్లకు రూ.175 కోట్ల కమీషన్ విడుదల

- కరోనా విపత్కర పరిస్థితుల్లో పేదలను ఆదుకున్నాం
- 16 విడతలుగా ఉచిత నిత్యావసరాలను పంపిణీ చేశాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : రాష్ట్రంలో రేషన్ డీలర్లకు 8 విడతల నిత్యావసరాల పంపిణీకి సంబంధించి రూ.175 కోట్ల కమీషన్‌ను విడుదల చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . గురువారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాగిత కొండ ( జేమ్స్ ) , జిల్లా గౌరవాధ్యక్షుడు కొత్త మురళీ కృష్ణారావు , వైసీపీ గుడివాడ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ తదితరులు కలిశారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కాగిత కొండ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని చెప్పారు . వీరంతా కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించి సేవలందించారన్నారు . 16 విడతల ఉ చిత నిత్యావసర సరుకుల సరఫరా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు . ఈ సరఫరాకు సంబంధించి 8 విడతల కమీషన్ బకాయిలు ఉన్నాయని , వీటిని విడుదల చేయడం పట్ల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున మంత్రి కొడాలి నానికి కృతజ్ఞతలు తెలిపారు . మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ విధించాయన్నారు . ఈ సమయంలో పేదలు ఆకలితో ఉ ండకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహనరెడ్డి పౌరసరఫరాల శాఖ ద్వారా ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు . గత ఏడాది మార్చి నుండి నవంబర్ వరకు 16 విడతలుగా ఉచితంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు . రేషన్ పంపిణీకి సంబంధించి డీలర్లకు ఇవ్వాల్సిన 8 విడతల కమీషన్ ను ఇప్పటికే విడుదల చేశామని , మిగతా కమీషనను కూడా విడుదల చేయడం జరిగిందని చెప్పారు . ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4 కోట్ల 27 లక్షల 33 వేల 552 మందికి గత ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ఇంటి వద్దకే రేషనను సరఫరా చేస్తున్నట్టు తెలిపారు . ఈ డోర్ డెలివరీ పరిధిలోకి రాష్ట్రంలోని ఒక కోటి 45 లక్షల 98 వేల 036 బియ్యం కార్డులు వచ్చాయని అన్నారు . కార్డుదారుల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయనున్నామని తెలిపారు . ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా 9,260 మొబైల్ వాహనాలు సేవలందిస్తాయని అన్నారు . సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ నూతన ఒరవడికి నాంది పలికిన సీఎం జగన్మోహనరెడ్డి దేశంలోనే తొలిసారిగా ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంత వరకు ఏ రాష్ట్రంలోనూ లేని డోర్ డెలివరీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు . నాడు ప్రజాసంకల్ప యాత్ర సమయంలో ఇంటి వద్దే రేషన్ ను అందజేస్తానని ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం జగన్మోహనరెడ్డి నిలబెట్టుకున్నారన్నారు . డోర్ డెలివరీ వాహనాలను వివిధ కార్పోరేషన్ల ద్వారా లబ్ధిదారులకు అందజేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని మంత్రి కొడాలి నాని చెప్పారు .

### 27న రంగసాయి నాటక సంఘం ఆధ్వర్యంలో

# ప్రపంచ రంగస్థల దినోత్సవం

**7 విభిన్న ప్రత్యేక ఏకపాత్రాభినయ ప్రదర్శనలు**

ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని విశాఖకు చెందిన ప్రముఖ రంగస్థల నాటక సంస్థ "రంగసాయినాటక సంఘం" ఆధ్వర్యంలో ఈ నెల 27న శనివారం ఉదయం 10 గంటలకు టి.ఎస్.ఆర్ . కాంప్లెక్స్ , వైభవ్ జ్యూయలర్స్ ఎదురుగా ఉన్న రంగసాయి నాటక గ్రంథాలయం వేదికగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రంగసాయి నాటక సంఘం, నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం వేడుకల్లో భాగంగా వివిధ నాటకాల ముఖ్య సన్నివేశాలు ఆధారంగా రంగస్థల కళాకారులు నటించే మొత్తం 7 ప్రత్యేక ఏకపాత్రాభినయ ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఏకపాత్రాభినయ ప్రదర్శనలలో మొదటగా "అల్లూరి సీతారామరాజు" నాటకంలో అల్లూరి సీతారామరాజు ఏకపాత్ర అభినయం వై.వి.కృష్ణా రావు ప్రదర్శిస్తారని. రెండో ప్రదర్శనగా "ప్లాస్టిక్ భూతం" నాటిక సన్నివేశంలో ఒక పాత్రను నటుడు, గిన్నిస్ వర్ల్డ్ రికార్డ్ హోల్డర్ కోరుకొండ రంగారావు ప్రదర్శిస్తారని.

మూడో ప్రదర్శనగా' రక్త కన్నీరు ' నాటకంలో ముఖ్యమైన గోపాల్ పాత్రను ప్రముఖ రంగస్థల కళాకారులు కె.అబ్రహం ప్రదర్శన చేస్తారని. నాలుగవ ఏకపాత్ర ప్రదర్శనగా "కన్యాశుల్కం" నాటకంలో 'గిరీశం' పాత్రను విశాఖకు చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు కె. శ్రీనివాస్ ప్రదర్శన చేస్తారని. ఐదవ ఏకపాత్ర ప్రదర్శనగా 'రైతు ఆవేదన' ఏకపాత్రను రంగస్థల కళాకారులు హుష్ కాకి అప్పారావు ప్రదర్శిస్తారని.

ఆరోవ ప్రదర్శనగా "సగటు మనిషి" ఏకపాత్రను పి.అన్వేష్ ప్రదర్శిస్తారని. ఏడో ప్రదర్శనగా "రాణి రుద్రమదేవి" ఏకపాత్రాభినయంను కుమారి కె.జోషిత ప్రదర్శన చేస్తారని తెలిపారు.

ఈ ఏకపాత్ర అభినయ ప్రదర్శనల కార్యక్రమానికి అనుసంధాన కర్తగా, వ్యాఖ్యాతగా సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ రంగస్థల నటుడు నాగనబోయిన నాగేశ్వరరావు ( ఎన్ఎన్ఆర్) వ్యవహరిస్తారని తెలియజేశారు.నాటకాభిమానులు, నగర ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రపంచ రంగస్థల దినోత్సవం వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కార్యక్రమ నిర్వాహకులు బాదంగీర్ సాయి కోరారు.

# మీడియా ప్రతినిధుల పై అక్రమ కేసులను ఖండిస్తున్నాం..

## అక్రమాలు అవినీతిని బయట పెడితే మీడియాపై దాడులు..

## అధికారులు, ప్రదనోపాధ్యాయులు కుమ్మక్కు తో ఇటువంటి సంఘటనలు..

## నాడు నేడు నిధులు దుర్వినియోగనీకె ..బెదిరింపు లా..




పాడేరు : విశాఖ ఏజెన్సీ పాడేరు ఐటీడీఏ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో నాడు-నేడు పనులపై జరుగుతున్న అవకతవకలను వెలికితీసేందుకు మీడియా ప్రతినిధులు ఓ పాఠశాలలో వెళ్లి కవరేజ్ చేస్తుండగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుని కుమారుడు దురుసుగా ప్రవర్తించడం తో తిరగబడిన పాత్రికేయులపై హుకుంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి మీడియా ప్రతినిధులను నిర్బంధించారు. అధికారుల అండదండలు రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీస్ అధికారులు బాధితులు కేసు పెట్టిన వెంటనే ఎటువంటి విచారణ లేకుండా నిర్బంధించడం దారుణమని గిరిజన ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. మీడియా స్వేచ్ఛను హరిస్తున్న అధికారులు, ప్రదనోపాద్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నాడు నేడు పనుల్లో పలు పాఠశాలల్లో విద్యార్థుల చేత వెట్టిచాకిరి పనులు, కూలి పనులు చేయిస్తూ ప్రధానోపాధ్యాయులు, నాడు నేడు నిధులను ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కై ఇస్ట్ మేసన్ , యం బుక్ రికార్డ్ చేసి నిధులు ఖర్చు చేస్తూ ఎవరి వాటా వారు దోచుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశా లలను తీర్చిదిద్దేందుకు సుమారు 113 కోట్లు ఏజెన్సీ కి నిధులు సొమ్ము ప్రధానోపా ధ్యాయుల ఎకౌంట్లో వేయడంతో విచ్చలవిడిగా ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు పైన పూతలను చూసి పూర్తి చేశారంటూ ధ్రువీకరించడం దారుణమని అంటున్నారు. నాడు నేడు పనులలో ప్రధానోపాధ్యాయుని తో పాటు స్థానిక ఇంజనీరింగ్ అధికారుల బాధ్యత కూడా ఉంటుందని ప్రధానోపాధ్యాయుని తో పాటు ఇంజనీరింగ్ అధికారులను కూడా బాధ్యులుగా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రదనోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోకుండా కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధుల పై దాడులు చేయడం కేసులు పెట్టడం సరికాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి ఇటువంటి చర్యలు మానుకొని ప్రయోజనం కలిగే విధంగా పాఠశాల పనులు నిర్వహించాలని మేధావులు పేర్కొంటున్నారు.దీనిపై పి ఓ ఐటీడీఏ ని కలిసి వివరించారు.దీనిపై స్పందించిన పి ఓ సమగ్ర విచారణ కు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకు జీ. విజయకుమార్ ను నియమించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని పోలీసులు శాఖ డి ఎస్ పి కు సిపరస్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేఖరుల సేవా సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక భావం ప్రజలందరూ అలవర్చుకోవాలి ఎమ్మెల్యే అదీప్ రాజ్





సబ్బవరం: ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ పేర్కొన్నారు మండలంలోని అంతకాపల్లి పంచాయతీలో ముత్యాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం జరిగింది ఈ పండగ ఈ పండగ మహోత్సవానికి ఎమ్మెల్యే అదీప్ రాజ్ దంపతులు పాల్గొన్నారు.

దంపతులు ఇక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యేఅదీప్ రాజ్ శిరీష దంపతులకు స్వాగతం పలికిన వారిలో సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి వైసిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు,చొక్కాకుల గోవింద్,సబ్బవరపు రామకాసు,మాజీ సబ్బవరపు ముత్యాలనాయుడు పాల్గొన్నారు అనంతరము ఎమ్మెల్యే దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు గొంప రమణ ఉత్సవ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రూ. 37.53 లక్షల చెక్కును జివిఎంసి కమిషనర్ కు అందించిన కోరమండల్ యాజమాన్యం




విశాఖపట్నం : జివిఎంసి పరిధిలోని 46వ వార్డు అభివృద్ధి కొరకు రూ.37.53లక్షల చెక్కును సి.ఎస్.ఆర్. నిధుల క్రింద జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనకు కోరమండల్ యాజమాన్యం తన చాంబర్ లో అందించారు. ఈ నిధులతో 46వ వార్డు పరిధిలోని గొందేశివానిపాలెం, శ్రీరాం నగర్, ములగాడలోని ఎస్.సి. కోలనీ, గొల్లలపాలెం ఏరియాలో కమ్యునిటీ హాలుల మరుగుదొడ్ల నిర్మాణం కొరకు, పిలకవానిపాలెం కుంచమ్మ కోలనీలో ప్రజలకు త్రాగు నీటి సరఫరా కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయుట మొదలగు పనులు చే ప ట్టే ం ద ు క ు వినియోగిస్తారని కార్పొరేషన్ ప్రధాన ఇంజినీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు ఎం. వెంకాటేశ్వర రావు, పర్యవేక్షక ఇంజినీరు ఎం. గణేష్ బాబు, కోరమండల్ జనరల్ మేనేజర్(ఫైనాన్స్) జె. మహేష్, జనరల్ మేనేజర్(హెచ్.ఆర్.) డా. కె. రంగ కుమార్, డిప్యుటీ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఆర్. శ్రీనివాసరావు, కన్సల్టెంట్ ధర్మ, మేనేజర్(హెచ్.ఆర్.) కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో హిందూ ధర్మ ప్రచార యాత్ర

## - గిరిపుత్రుల సేవలో విశాఖ శ్రీ శారదాపీఠం

## - అరకులోయలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన స్వాత్మానందేంద్ర స్వామి





అరకు (విశాఖ రూరల్): విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఉపాధ్యాయులను కోరారు. పురాణేతిహాసాల్లో ఉండే నీతులను బోధించడం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజాన్ని ప్రపంచానికి అందించ వచ్చని సూచించారు. వీటి ద్వారా అసమానతలను రూపుమాపడం సాధ్యమవుతుందని వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర గురువారం విశాఖ ఏజెన్సీకి చేరింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్వామీజీ గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. అరకువ్యాలీలోని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. శ్రీకృష్ణ మందిరానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- గిరిపుత్రుల సేవలో విశాఖ శ్రీ శారదాపీఠం
- అరకులోయలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఆధ్యాత్మిక రంగానికే పరిమితం కాకుండా సామాజిక రంగంలోనూ సేవలందిస్తోంది విశాఖ శ్రీ శారదాపీఠం. ఆ పీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర విశాఖ ఏజెన్సీలోని అరకు ప్రాంతానికి చేరుకుంది. ఈ సందర్భంగా అరకులోయలోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ వేదికగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గిరిజనుల కోసం ఏర్పాటు చేశారు. 14 విభాగాలకు చెందిన డాక్టర్లు ఈ శిబిరంలో వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా చేయించనున్నారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో జీవించే అడవిపుత్రులు దేవుడితో సమానమన్నారు. ఈ కారణంగానే గతంలో గురువులు స్వరూపానందేంద్ర వారు బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా తమ గళం విప్పారని గుర్తుచేశారు. గిరిజనుల జీవన శైలికి ఇబ్బందులు ఎదురైతే విశాఖ శ్రీ శారదాపీఠం అండగాఉంటుందని స్పష్టం చేశారు.

ఋ: ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లోని కోరాపుట్ జిల్లా పాడువా గిరిజన గ్రామంలో తరిగొండ వెంగమాంబ భజన బృందాలను కలిసిన స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి. ఆదివాసీ మహిళలకు విశాఖ శ్రీ శారదాపీఠం తరపున చీరలు పంపిణీ. ఆదివాదీ సాంప్రదాయం మేరకు స్వామీజీకి స్వాగతం పలికిన పాడువా గ్రామస్థులు.



అరకులోయలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం గిరిజన మహిళకు పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేస్తున్న శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు



# కరోనా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం





గోపాలపట్నం : బుచ్చి రాజుపాలెం ఎన్ ఎస్ టి ఎల్ గేటువద్ద నున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా వ్యాక్సిన్ కంపెనీ కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో కార్పొరేటర్ రమణ మాట్లాడుతూ కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలి అలాగే చేతులను నిత్యం సబ్బుతో శుభ్రపరుచుకోవాలి అలాగే సోషల్ డిస్టెన్స్ పాటించాలని వార్డు ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో లో వార్డు ప్రెసిడెంట్ ఎలమంచిలి ప్రసాద్ టిడిపి అర్బన్ జిల్లా కార్యదర్శి నరవ పైడిరాజు సతీష్ గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, వార్డ్ లో పర్యటన



భీమునిపట్నం : జీవి ఎం సి భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి జోన్ అధ్యక్షులు గంటా నూకరాజు సంయుక్తంగా నేరళ్ళవలస కోలనీలో పర్యటించి స్థానికుల నుండి పలుసమస్యలులై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలతో కార్పొరేటర్ గంటా అప్పలకొండ చర్చిం చారు స్థానికులు మాట్లాడుతూ వీధిలైట్లు ఎక్కడా వెలగడం లేదని, కులాయిలులేక, సరైన బోర్ వెల్స్ లేక తీవ్రమైన మంచినీటి ఎద్దడితో బాధపడుతున్నామని, కాలువలు సక్రమంగా లేవని, ఉన్న కాలువలు కూడా ఎక్కడికక్కడ పేరుకుపోయి ఊరంతా దోమలుతో నానా ఇబ్బందులు పడుతున్నామని, రోడ్లు కూడా సరీగా లేవని వాపోయారు. స్థానికులు వాడే నీరంతా రోడ్డుమీదకు రావడం వలన ఊరంతా బురద బురదగా తయారై ప్రజలంతా రోగాలకు గురవుతున్నారని, చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి ఉందని అన్నారు. ఇన్నిరకాల సమస్యలతో బాధపడుతున్న నేరళ్ళవలస కోలనీ ప్రజలను ఉద్దేశించి కార్పోరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడుతూ. ఇక్కడ సమస్యలను అన్నింటిని ఆయా డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఈ గ్రామానికి నీటి సమస్యను తీర్చడం కోసం తాత్కాలికంగా వాటర్ ట్యాంకుల ద్వారా అవసరమున్నంతవరకు రప్పించి ఏర్పాటు చేస్తానని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ.కార్పొరేషన్ ఎన్నికల్లో నా. బార్య గంటా అప్పలకొండను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు నా ఆడపడుచులు, పెద్దలు, యువత, స్థానికులందరికీ శిరస్సువంచి నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు.తప్పకుండా మీ సమస్యలను జోనల్ అధికారుల దృష్టికి లేక జిల్లా అధికారుల దృష్టికి అయినా తీసుకొని వెళ్లి పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వియ్యాపు అప్పలనాయుడు, రేగాని శంకర్ రావు, నల్ల రాజు, నడిగట్ల క్రిష్ణ, నడిగట్ల శ్రీను, రేగాని రాంబాబు, వాసుపల్లి వంశీ, పిల్లా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# సిరులొలికించే సింహాద్రినాథుడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతిప్రాచీనమైన నారసింహ పుణ్యక్షేత్రం సింహాచలం. విశాఖపట్నానికి 16కి.మీ. దూరంలో సముద్ర మట్టానికి 800 అడుగుల ఎత్తున ఓ పెద్ద కొండపై వరహ నరసింహస్వామి ఆలయం వెలసింది. ఏడాదిలో 364 రోజులు స్వామి మూర్తి పూర్తిగా చందనంతో కప్పబడి లింగాకార రూపంలో దర్శనమిస్తుంది. వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రం నిజరూపంలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. దీనినే చందన యాత్ర అంటారు. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆలయాల్లో ఇదొకటి. ఆలయం వరకు నిర్మించిన ఘూటరోడ్డు అవాస, జీడిమామిడి తోటల మధ్యగా పోతుంది. సందర ప్రకృతి దృశ్యాలతో ఈ క్షేత్రం మనసుకు హాయి గొలుపుతుంది. కొండ ఎక్కేందుకు మెట్లదారి కూడా ఉంది. పర్వతం ఎక్కుతుంటే క్రమంగా గంగాధర, గోదావరి ధార, కూర్మధార, ఆకాశధార తదితర ధారలు కనిపిస్తాయి. ఇవన్నీ స్నానానికి అనుకూలంగా ఉంటాయి. పూర్వం హిరణ్య కశిపుణ్ణి సంహరించిన తరువాత ప్రహ్లాదునిచే ఈ స్వామిని ఇక్కడ ప్రతిష్ఠించినట్టు ఇతిహాసం పేర్కొంటోంది. ఇక్కడి ప్రధాన దైవం విష్ణువు. క్షేత్ర పాలకుడు ఈశ్వరుడు. అత్యంత పురాతనమైన ఈ క్షేత్రంలో 500 శిలా శాసనాలు లభించాయి. ఇందులో ఎక్కువ భాగం 11వ శతాబ్దానికి చెందినవి. 9వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తోంది. ఆయాకాలాల్లో ఈ ఆలయాన్ని పునరుద్ధరిస్తూ వచ్చిన రాజులలో కులోత్తుంగం చోళుడు (11వ శతాబ్దం), కోణార్క దేవాలయాన్ని నిర్మించిన తూర్పు గంగరాజు నరసింహదేవుడు (13వ శతాబ్దం), విజయనగర సామ్రాజ్య సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయలు, అలాగే పూసపాటి వంశీయులైన విజయనగర రాజులు ఉన్నారు. ఈ ఆలయంలో గర్భ గృహం, ముఖమండపం, ఆస్థాన మండపం, కళ్యాణ మండపం, అమ్మవారి గుడి ఉన్నాయి. ఈ దేవాలయం శిల్పకళా సంపదకు ప్రసిద్ధి. ప్రధాన ఆలయాన్ని దక్షిణ దేశ శిల్ప వాస్తుశాస్త్ర ప్రకారం నిర్మించారు. ముఖ మండపాన్ని ఓఢ్ర పద్ధతిలో నిర్మాణం చేసారు. గర్భాలయంపై విమానాన్ని ద్రావిడ పద్ధతిలో నిర్మించారు. ఈ దేవాలయంలోని స్తంభాలు శిల్ప సౌందర్యానికి నామాంతరంగా నిలుస్తాయి. ఒక్కో స్తంభాన్ని మలచడానికి ఒక్కో ప్రత్యేక పద్ధతిని అవలంభించినట్టు సృష్టమవుతుంది. కొన్ని స్తంభాలపై నాగబంధం, కొన్నింటిపై స్త్రీ విగ్రహాలు దర్శనమిస్తాయి. గర్భాలయం చుట్టూ విష్ణు అవతారాలను చెక్కారు. కొన్ని శృంగార దృశ్యాలు కూడా ఉన్నాయి. గుడి ముఖ మండపంలో ఓ స్తంభం ఉంది. దీన్ని కప్పస్తంభమని పిలుస్తారు. దీన్ని కౌగలించుకుంటే సంతాన సౌభాగ్యం కలాగుతుందని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఇక మండపంలో పలు స్తంభాలపై అలసా కన్యల విగ్రహాలను అందంగా తీర్చిదిద్దారు. ఈస్వామికి ఎన్నో విలువైన ఆభరణాలున్నాయి. సింహాచలం కొండ దిగువున స్వామి వారి పుష్కరిణి ఉంది. ప్రతి ఏటా పుష్యబహుళ అమావాస్య రోజున స్వామి తన దేవేరుల సమేతంగా కొండ దిగి వచ్చి పుష్కరిణిలో ఉన్న భైరవస్వామిని దర్శించి తిరిగి కొండకు చేరుకుంటారని స్థల పురాణం వల్ల తెలుస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ క్షేత్రానికి వచ్చి మొక్కుబడులు తీర్చుకుంటారు. ప్రతిరోజు 5వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా సమకూర్చేందుకు ఆలయ నిబంధనలు అనుమతిస్తున్నాయి. భక్తులు ప్రతిరోజు 3 నుంచి 10వేల మంది వరకు వస్తుంటారని ఆలయ అధికారులు చెబుతారు. ఈ ఆలయానికి ఏటా రూ. 40 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఈ క్షేత్రానికి విజయనగరం పూసపాటి వంశీయులైన రాజులు 11, 200 ఎకరాలను ఉదారంగా సమర్పించడం గొప్ప విశేషంగా చెబుతారు. కొండ మీద గల గజపతి సత్రంలో 48 గదులున్నాయి. 8 కాటేజీలున్నాయి. కొండ కింద గల నారసింహ సదన్‌లో 68 గదులు, అలాగే టి.టి.డి నిర్మించిన సత్రంలో 12 గదులున్నాయి. పుష్కరిణి సత్రంలో 40 గదులున్నాయి.

# నర్మదా, సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్



*మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తున్న పవిత్ర జీవ నది నర్మదా. నర్మదాతో పాటుగా సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్. ఉత్తర భారతాన్ని దక్షిణాది విడగొడుతున్న పర్వత సానువైన వింధ్యలోని ప్రాంతం అమర్‌కంటక్. హిందువులు పవిత్ర క్షేత్రంగా పేర్కొనే దానిలో అమర్‌కంటక్ ఒకటి. అన్ని నదులు కంటే భిన్నంగా తూర్పు నుంచి పడమరకు ప్రవహించే అతిపెద్ద నదుల్లో ఒకటి నర్మదా. ఇక్కడే ఉద్భవించిన సోన్ నది మాత్రం తూర్పు ముఖంగా ప్రవహిస్తుంది. అడవుల మధ్య ఉన్న ప్రాంతం కావడంతో పచ్చదనంతో కళకళలాడుతుంది అమర్‌కంటక్. మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌ల మీదగా 1,312 కి.మీ. మేర ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. నర్మదా సంగమ ప్రాంతం గుజరాత్‌లోని భారూచ్‌కు 50 కి.మీ. దూరంలో ఉంది. మనదేశంలో ఐదో అతిపెద్ద నది నర్మదా. దేశంలోని అన్ని నదులు తూర్పు వైపుకు ప్రవహిస్తుంటే నర్మదా, తపతి, మాహిలు మాత్రం పడమర దిశగా ముందుకు సాగుతాయి. నర్మదా నది వల్ల ఎక్కువ లబ్ది పొందేది మధ్య ప్రదేశ్. నర్మదకు 41 ఉపనదులు ఉన్నాయి. సాత్పూరా పర్వత శ్రేణిలో జన్మించినవి 22 నదులు కాగా, మిగిలిన 19 నదులు వింధ్య లోవి. భారతదేశం లోని పవిత్ర పంచ జీవ నదుల్లో నర్మద ఒకటి. మిగిలినవి గంగా, యమునా, గోదావరి, కావేరి. విష్ణు పాదోద్భవి అయిన పవిత్ర గంగానదిలో ప్రతి ఏడాది కోట్లాది జీవరాశులు స్నానం చేయటంవల్ల అపరిశుభ్రం అవుతుంది. గంగా మాత తిరిగి పవిత్రంగా మారాలంటే నర్మదలో స్నానం చేయమని పరమ శివుడు ఆమెను ఆదేశించాడు. నర్మదా నది పవిత్రత, ప్రాముఖ్యత గురించి రామాయణం, మహాభారతాలతో పాటుగా వాయు, స్కంధ పురాణాల్లో వివరించారు.*

**ప్రముఖ పుణ్యక్షేత్రాలు**

**అమర్‌కంటక్**

*నర్మదా నది జన్మించిన ప్రాంతం అమర్‌కంటక్. వింధ్యా-సాత్పూరా పర్వత శ్రేణులను కలిపే మైకాల్ పర్వతాల్లోని ప్రాంతం అమర్‌కంటక్. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 1067 మీటర్లు ఎత్తున ఉంది. ఇక్కడ ఉన్నటువంటి నర్మదా నది దేవాలయాన్ని నాగపూర్ భోన్స్‌లే రాజులు నిర్మించారు. బాఘేల్, కల్చూరి వంశ రాజులు అమర్‌కంటక్‌లో అనేక దేవాలయాలు నిర్మించారు.*

**ఓంకారేశ్వర్**

*ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి ఓంకారేశ్వర్. ఇక్కడ వెలసిన శివుడు పేరు ఓంకారేశ్వరుడు.*

**మహేశ్వర్**

*దక్షిణ అవంతి రాజ్య పరిధిలోని ప్రాంతం మహిషసతి. మహాభారతం, రామాయణంలలో దీని గురించి ప్రస్తావన ఉంది. ఇక్కడి దేవుడి పేరు మహేశ్వరుడు. మహిషసతిని ప్రస్తుతం మహేశ్వర్‌గా పిలుస్తున్నారు.*

**ఎలా చేరుకోవాలి ?**

***విమాన మార్గం** : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ.) సమీపంలోని విమానాశ్రయాలు.*

***రైలు మార్గం** : పెండ్రా రోడ్ సమీపంలోని రైల్వే స్టేషన్. అమర్‌కంటక్ నుంచి 42 కి.మీ. దూరంలో ఉంది పెండ్రా రోడ్. కత్ని-బిలాస్‌పూర్ మార్గంలో ఉంది పెండ్రా రైల్వే స్టేషన్.*

***రహదారి మార్గం** : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ).*

# ప్రకృతి అందాల సిరి అనంతగిరి



**తరచి చూడాలే కానీ.. రాష్ట్ర రాజధాని చుట్టూ ఎన్నో సుందరమె%న ప్రదేశాలు ఉన్నాయి. అందులో అతి ముఖ్యమె%ంది అనంతగిరి. హైదరాబాద్‌కు 80 కిలోమీటర్ల దూరంలో.. వికారాబాద్‌కు కూతవేటులో ఉన్న అనంతగిరికి సాగే ప్రయాణం ఓ మధురానుభూతినిస్తుంది...పసుపుపచ్చ లోగిలిలో ప్రకృతి అందాలు ఆరబోసినట్టు..! ఊటీకి తీసిపోని కొండలు, కోనల్లో విహరించినట్టు...! ఆకాశగంగే వచ్చి ఇక్కడ పారుతున్నట్టు...! మునులు తపస్సు చేస్తున3్నట్లు...! దేవతలు కొలువుదీరినట్టు..! గతమెంతో పునరావృతమె%నట్టు.. చారిత్రక కట్టడాలు, శిల్పకళా సంపద... ప్రకృతి అందాలు.. చరిత్రకు సజీవ సాక్షాలుగా నిలుస్తున్నాయి. ఎన్నెన్నో అందాలను తన ఒడిలో నింపుకున్న అనంతగిరి రారమ్మని పిలుస్తోంది...**




పిల్లగాలులు మేనును తాకుతుంటే... దారంతా ప్రకృతి అందాలు ఆహ్వానం పలుకుతుంటే మె%మరిచిపోవాల్సిందే. కాలుష్యానికి దూరంగా, పచ్చని రమణీయత మధ్య ఉన్న అనంతగిరి ఆలయానికి చేరుకోగానే భారీ హనుమంతుడు, గరుత్మంతుడు భక్తులకు, పర్యాటకులకు దర్శనమిస్తారు! నిత్యం కాంక్రీట్ జంగిల్‌లో రణగొణ ధ్వనుల మధ్య నివసించేవారికి అక్కడికి చేరుకోగానే గొప్ప స్వాంతన చేకూరుతుంది. ఆలయ ముఖద్వారం, పరిసర ప్రాంతాలు పరవశింపచేస్తాయి. ఆధ్యాత్మిక చింతనకు చిగురులు తొడుగుతాయి. భక్తుల కొంగుబంగారంగా పిలుచుకొనే అనంతపద్మనాభుడి ఆలయంలో నిత్యం భక్తుల సందడి నెలకొంటుంది. ఇక్కడి ఆలయ అర్చకుల పూజావిధానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆలయ కిందిభాగంలో కోనేరు ఉంటుంది. మెట్ల ద్వారా ఆ దారి గుండా వెళ్తుంటే వానరసమూహాలు... నెమళ్లు తారసపడుతాయి. ఆ దృశ్యాలు వర్ణించలేనివి! దారికిరువె%పులా మునులు తిరుగాడిన స్థలాలు.. మార్కండేయుడి తపోవనం దర్శనమిస్తాయి. ఆలయం నుంచి కొంతదూరం వెళ్లగానే పుష్కరిణి కనిపిస్తుంది.అక్కడ భక్తులు స్నానమాచరిస్తారు.

**ప్రకృతి రమణీయత:**

పుష్కరిణినే మూసీ అని కూడా పిలుస్తారు. పురాతన కాలం నాటి గుహలు... చారిత్రాత్మక, పురాతన కట్టడాలు చరిత్రకు సజీవ సాక్షంగా నిలుస్తాయనడానికి అనంతగిరి ఉదాహరణగా చెప్పుకోవచ్చు! పుష్కరిణి దాటగానే దట్టమె%న అడవులు.. అందమె%న లోకేషన్స్ ఇక్కడి ప్రకృతి రమణీయతకు అద్దం పడతాయి. ఇక్కడ పర్యాటకులు ఆనందంగా గడుపుతూ సేద తీరుతారు. భక్తుల అనంతమె%న కోరికలు తీర్చే పేరుండటంతో అనంతపద్మనాభుడిగా పిలుచుకుంటారు. కర్ణాటక, మహారాష్ట్ర వాసులకు ఈ ఆలయం ఇంటిదె%వంగా విరాజిల్లుతోంది.

**మూసీ పుట్టుక ఇక్కడే:**

బలరామకృష్ణుల పాదాలు కడిగిన నీరే జీవనదిగా మారింది. కాలక్రమేణా దీనిని మూసీనది అని పిలవడం జరుగుతోంది. ఇది హైదరాబాద్, నల్లగొండ జిల్లాల మీదుగా ప్రవహించి కృష్ణానదిలో కలుస్తుంది. కృష్ణానదికి మూసీనది ఉపనది కావడంతో ఇది ప్రత్యేకత సంతరించుకుంది.

**కనువిందు చేసే కోనేరు:**

పద్మనాభుని ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిని భవనాశిని

అ ని

పిలుస్తున్నారు. భక్తుల

పాపాలను హరించి, వారికి సత్ఫలితాలు ప్రసాదించడంతో ఈ కోనేటికి ఈ పేరు వచ్చిందని ఇక్కడివారు చెబుతుంటారు. ఈ కోనేటితో పాటు స్వామి వారి ఆలయ ప్రాంగణంలో 7 గుండాలు ఉన్నాయి. కాలక్రమేణా అవి

శిథిలావస్థకు చేరుకున్నాయి. పెళ్లికాని యువతీ యువకులు ఈ కోనేటిలో స్నానమాచరించి స్వామివారికి పూజలు చేసినట్లయితే కోరికలు ఫలిస్తాయని ఇక్కడికి వచ్చే భక్తుల నమ్మకం.

**మార్కండేయ గుహ:**

పసివయస్సులో తనను యముడు అంతమొందిస్తాడని తెలిసిన మార్కండేయుడు శివసాక్షాత్కారంతో పూర్ణాయుష్కుడవుతాడు. అనంతరం మార్కండేయుడు అనంతగిరి కొండల్లో తపస్సుకు పూనుకొంటాడు. కలియుగ ప్రారంభంలో మార్కండేయుని భక్తికి మెచ్చిన మహా విష్ణువు అనంత పద్మనాభస్వామి అవతారంగా మార్కండేయునికి దర్శమిస్తాడు.

**ఏటా రెండు జాతరలు:**

భక్తుల కోరికలు తీర్చడంలో కొంగుబంగారంగా పేరొందిన అనంత పద్మనాభస్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వె%భవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలు ప్రతీ ఏడాదిలో రెండుమార్లు నిర్వహిస్తారు. కార్తీక మాసంలో కార్తీక శుద్ధ పౌర్ణమిన పెద్దజాతరను 15 రోజుల పాటు నిర్వహిస్తారు. ఆషాడ శుద్ధ ఏకాదశిన మూడు రోజుల పాటు చిన్నజాతర నిర్వహిస్తారు.

**ఆలయ ప్రాశస్త్యం:**

ఈ అనంత పద్మనాభ స్వామి ఆలయం అతి పురాతనమె%ంది. 13 వందల ఏళ్ల చరిత్ర ఈ ఆలయానికి ఉన్నట్టు తెలుస్తోంది. ప్రకృతి ఒడిలో వెలసిన అనంత పద్మనాభ స్వామి పేరు మీదుగానే ఈ కొండలను అనంతగిరి కొండలుగా పిలుస్తున్నారు. అనంతగిరి ప్రత్యేకత గురించి విష్ణు పురాణంలో పేర్కొనడం విశేషం.

**సినిమా షుటింగ్ స్పాట్:**

టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ నిర్మాతలు సైతం వికారాబాద్, అనంతగిరి కొండలను షుటింగ్‌లకు ఎంచుకుంటున్నారు. అనంతగిరి కొండలను, అక్కడే కొలువుదీరిన అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని చూసేందుకు పర్యాటకులే రావడం లేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్ సినిమా షుటింగ్‌లకు ఇక్కడి ప్రాంతాలు అనువె%నవని సినీ నిర్మాతలు, దర్శకులూ ఈ ప్రాంతం పట్ల ఆసక్తి చూపుతున్నారు.. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో సినీ ప్రముఖులు ఇక్కడి అందమె%న లోకేషన్స్‌పై మక్కువ చూపుతున్నారు. తక్కువ ఖర్చుతో పాటు సహజత్వానికి

వీ లం ం డ ట వే ం

ఇందుకు కారణం. దశాబ్దకాలంగా నిర్మితమె%న సినిమాల్లో దాదాపు 60 శాతానికి పైగా ఇక్కడ షుటింగ్ చేసినవే కావడం విశేషం. మొదట్లో చిన్న సినిమాలకే పరిమితమె%నా.. నేడు అగ్ర హీరోల షుటింగ్‌లు అనంతగిరి కొండల్లో జరుగుతున్నాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు విడిది, భోజన తదితర సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తూ అన్ని హంగులతో కూడిన హరిత

రిసార్ట్ కూడా ఉంది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ ఆకర్షించేందుకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించారు. టూరిజం రిసార్ట్ ఏర్పాటుతో సినీ పరిశ్రమ వాళ్లకు ఎంతో ఉపయుక్తంగా మారింది. అంజి, పౌర్ణమి, రెడీ, జయం వంటి ఎన్నో హిట్ సినిమాలు ఇక్కడ చిత్రీకరణ జరుపుకున్నాయి.

**ఎన్నెన్నో అందాలు:**

పక్షుల కిలకిల రావాలు... కుందేళ్ల పరుగులు... నెమళ్ల సోయగాలు.. పచ్చని పంటపొలాలతో కోట్‌పల్లి ప్రాజెక్టు కళకళలాడుతుంది. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి. నీటి అలలను ముద్దాడుతూ వచ్చే చల్లని గాలులు బరువెక్కిన శరీరాన్ని తేలికపరుస్తాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకులు ప్రాజెక్టులో జలకాలడుతూ ఆనందంగా గడుపుతారు. వికారాబాద్‌కు 30 కిలోమీటర్ల పరిధిలో, పెద్దేముల్‌కు సమీపంలో ఉన్న కోట్‌పల్లి ప్రాజెక్టు హాలీడే స్పాట్‌గా మారుతోంది.

**ఇప్పటికీ రహస్యమే:**

భూమి నుంచి గంగ బుడగ రూపంలో రావడం వల్ల బుగ్గరామలింగేశ్వరాలయంగా పిలువబడుతుంది. శ్రావణమాసం, కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక్కడి కోనేటిలో నిత్యం జలం ప్రవహించడం విశేషం. ఆ జలం ఎక్కడి నుంచి వస్తుందో ఇప్పటికే అంతుపట్టని రహస్యమే!

సూర్యోదయం సరిగ్గా సాయంత్రం స్కూల్ బెల్ కొట్టినట్టు 4 మరియు 5 గంటల సమయమప్పుడు సూర్యాస్తమయ సమయం కావడం వల్ల సూర్యుని బంగారపు కిరణాలు పచ్చని ప్రకృఎతి తో కలిసి అద్భుతమె%న దృఎశ్యంగా పర్యాటకులకి కనువిందు కలిగిస్తుంది. అలాగే ఇక్కడ ఉదయాన్నే సూర్యోదయం చూడటం ఒక మరుపురాని జ్ఞాపకం. ఈ ప్రాంతం పర్యాటకులకి రోజు వారీ బిజీ లె%ఫ్ స్టైల్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. అనంతగిరిలో అనంత పద్మనాభ స్వామి ఆలయం కలదు. వారాంతంలోని ఈ ఆలయం భక్తుల రాకతో కిటకిటలాడుతుంది.

**సాహసికులకు ట్రెక్కింగ్:**

మొదటి సారి ట్రెక్కింగ్ అనుభవాన్ని సొంతం చేసుకోవాలనుకునే వారికి అనువె%న ప్రదేశం ఇది. ట్రెక్కింగ్‌లో అందమె%న ప్రకృతి పర్యాటకుల మనస్సు దోచుకుంటుంది. అనంతగిరి ప్రాంతంలో ఎన్నో చిన్న చిన్న కొండలు ఉన్నాయి. ఇవి అన్నీ ట్రెక్కింగ్‌లో సందర్శించే అవకాశం కలదు. అనంతగిరి మరీ దట్టమె%న అడవి కాకపోవడం వల్ల అడవిలో దారి తప్పి పోయే అవకాశాలు తక్కువ. చాలా మంది ఈ ప్రాంతానికి ట్రెక్కింగ్ కోసమే ప్రత్యేకంగా వస్తారు. అయితే, అడవి లోపలకి వెళ్ళాలని అనుకునే వారు ఒక పెద్ద గ్రూప్‌గా వెళ్తే మంచిది. అడవిలో సాహసం చేయాలనుకునేవారికి అనంతగిరిలో ఎన్నో ట్రెక్కింగ్ మరియు కామ్పింగ్ అవకాశాలు కలవు. ఈ అటవీ ప్రాంతంలో రెండు ట్రెక్కింగ్ ట్రె%ల్స్ ఉన్నాయి. ఒకటి అనంత పద్మనాభ స్వామి టెంపుల్ వద్ద మరొకటి ఈ ఆలయం నుండి అర కిలోమీటరు దూరం లో కెరెల్లి వద్ద ప్రారంభం అవుతుంది. అనంతగిరి హిల్స్‌లో ఉన్న కామ్పింగ్ సైట్‌ని 'డెక్కన్ హిల్స్' అని అంటారు. ఇక్కడ అటవీ ప్రాంతంలో విహారం చాలా బాగుంటుంది.

వీటితో పాటు, పర్యాటకులు ఇక్కడ 'రాక్ క్లె%మ్బింగ్', 'బర్మా బ్రిడ్జి', 'స్పైడర్స్ వెబ్' మరియు టార్జాన్ స్వింగ్ వంటి ఎన్నో ఆక్టివిటీస్ లో పాల్గొని ఆనందించవచ్చు.

**కోటిపల్లి రిజర్వాయర్:**

నాగసముద్రం లేక్ లేదా కోటిపల్లి రిజర్వాయర్ అనంతగిరి హిల్స్ నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరం లో కోటిపల్లి రిజర్వాయర్ లేదా నాగసముద్రం లేక్ ఉంది. ఈ సరస్సు చాలా పెద్దది. వర్షాకాలంలో ఈ సరస్సు, నీళ్ళు సమృద్ధిగా కలిగి ఉండటం వల్ల ఎంతో ఆకట్టుకుంటుంది.

రవాణా మార్గం అనంతగిరి హిల్స్ కి చేరే రోడ్డు మార్గం చక్కగా ఉండడం వల్ల 100 కిలోమీటర్ల ప్రయాణంలో అలసట అస్సలు తెలియదు. కేవలం రెండు గంటల సమయం లోనే ఈ ప్రాంతానికి చేరుకోవచ్చు. అదే సొంత వాహనం ద్వారా లేదా ప్రైవేటు ట్రావెలర్స్ వాహనాల చేరుకోవడం మరింత సౌకర్యం. పబ్లిక్ రవాణా సౌకర్యం అంతగా అందుబాటులో లేకపోవడం ఒక కారణం. ఆహారాన్ని ఇంటి నుండి తీసుకువెళ్ళడం మంచిది.

ట్రెక్కింగ్ సమయంలో కూడా తినే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా, అనంతగిరి లోని భోజన సదుపాయాలు అంతంత మాత్రమే కావడం మరొక ముఖ్య విషయం. ఒక్క మాటలో అనంతగిరి గురించి చెప్పాలంటే ప్రకృతి ఒడిలో సేద దీరాలనుకునే వారికి హైదరాబాద్‌కి సమీపంలో ఉన్న అందమె%న ప్రదేశం అని అనవచ్చు.

# కొండవాలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

## - జీవీఎంసీ కమీషనర్ ను కలిసిన కె కె రాజు మరియు కార్పొరేటర్ లు
## - ఉత్తర నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి




విశాఖపట్నం : గురువారం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు నియోజకవర్గ పరిధి కార్పొరేటర్ తో వెళ్లి జీవీఎంసీ కమీషనర్ సృజన కి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ముక్యంగా ఇదివరకే నియోజకవర్గ పరిధిలో కొన్ని వర్క్స్ గురించి కె కె రాజు ఇచ్చిన పనులు కొన్ని టెండర్లు దిశగా కొన్ని, ప్రారంభ దిశగా కొన్ని ఉన్నవని అవి త్వరితగతిన పురయ్యే లా చూడాలని కోరారు. అలాగే 45, 46, 47, 48, 49, 50 వార్డు ల లో గల కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడలు, మెట్లు మార్గాలు, కాలు వలు, విద్యుత్ సౌకర్యం తదితరులు మౌలిక సదుపాయాల గల పనులకు ఇదివరకే టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు ఆసక్తి చూపటం లేదని కావున ఇవి అంచనా వ్యయం లు సరిచేసి అక్కడ పనులు పురయ్యేలా చూడాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న కమ్యూనిటి హాల్స్ సచివాలయంలకు కేటాయించినందున అక్కడ లేదా వేరే స్థలం లోని అయిన కొత్తగా కమ్యూనిటి హాల్స్ నిర్మించాలని కోరారు. పారిశుధ్య కార్మికుల ను పెంచి అన్ని ప్రాంతాలు పరిశుభ్రముగా ఉంచాలని , అండర్ గ్రౌండ్ వాటర్ కోసం తవ్విన రోడ్స్ వెంటనే పూర్తి చేసి రోడ్లు సరి చేయాలని,గెడ్డల పై రక్షణ గోడలు నిర్మించాలని, నియోజకవర్గ పరిధిలో ఉన్న కల్యాణ మండపాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే 48 వార్డులో పి హెచ్ సి ని ఏర్పాటు చేయాలని, వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. అంతే కాకుండా ఇంకా వార్డుల వారిగా పలు సమస్యలపై చర్చించారు. దీనిపై కమీషనర్ సృజన స్పందించి త్వరలో నే వార్డు వారిగా పర్యటన చేసి సమస్యలుపరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే జీవీఎంసీ లో డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్ లకు సంఖ్యా బలం ఆధారంగా రూమ్ లు కేటాయించాలని కౌన్సిల్ సబ్యులు కమిషనర్ ని కోరారు.





విశాఖ పశ్చిమ నియోజకవర్గం 52 వ వార్డు లో వివిధ (రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు) సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని జివిఎంసి కమిషనర్ సృజన ని మహా విశాఖ నగర డిప్యూటీ మేయర్ జీయ్యాని శ్రీధర్ తో కలిసి వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ.



గ్రేటర్ విశాఖ 14వ వార్డు కార్పొరేటర్ గా గెలుపొందిన కఠారి అనిల్ కుమార్ రాజు ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కేకే రాజు ఆధ్వర్యంలో గురువారం జీ.వి.ఎం.సీ కమీషనర్ సృజన ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వార్డ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఘనంగా అంతకాపల్లి ముత్యాలమ్మ పండుగ మహోత్సవం



సబ్బవరం: అంతకాపల్లి ముత్యాలమ్మ పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉత్తరాంధ్ర ఆరాధ్యదేవత గా విరాజిల్లుతుంది. అంతకాపల్లి ముత్యా లమ్మ తల్లి పండుగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మండలం లోని అంతకాపల్లి ముత్యాలమ్మతల్లి పండుగ మహోత్సవం గురువారం జరిగింది మండల వైయస్ఆర్‌సిపి నేత చొక్కాకుల వెంకటరావు సర్పంచ్, నారాయణమూర్తి ప్రత్యేక ఈ అంతకాపల్లి పంచాయతీలో అంతకాపల్లి, రావలమ్మ పాలెం, ఒమ్మివాణిపాలెం గ్రామప్రజలే కాకుండా ఉత్తరాంధ్ర నలుమూలలనుండి వచ్చి అమ్మవారి ఆలయం వద్ద క్యూల్లో నిల్చుని దూపదీప నైవేద్యాలతో అమ్మవారిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కోర్కెలు తీర్చే కల్పవల్లి అని అమ్మవారికి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఈ పండగ చాటింపు రోజు నుండి మత్స్యమాంసములు మారు వారం వరకు ముట్టరు అమ్మవారు స్వతహాగా బ్రాహ్మణ స్త్రీ కావడం అంతేకాకుండా భక్తుల నమ్మకం ప్రగాఢ విశ్వాసం కూడా తొలివేల్పు సందర్భంగా గ్రామంలో భారీ బాణాసంచా కాల్చారు పండగ రోజున భక్తులు నమ్మకంతో సదకం పుట్టుక దగ్గర చించుబుడ్డీలు కాలుస్తారు సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారిని పూలరథంతో అలంకరించి రావలమ్మపాలెం నుండి అంతకాపల్లి సదకంపట్టు వరకు పురవీధులలో ఊరేగించి సదకంపట్టును తీసుకువస్తారు ఈ పండుగ తిలకించడానికి మూడు జిల్లాల నుంచి భక్తులు తరలివస్తారు మధ్యాహ్నం 12 గంటలనుండి సాంబశివ మెడికల్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ జరిగింది.

ఈ కార్యక్రమంలో అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్,సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు దేముడు, గొంప రమణ తదితరులు పాల్గొన్నారు.



## 9వ వార్డులో పర్యటించిన జివిఎంసి మేయర్ మరియు కమిషనర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు కమిషనర్ డా. జి. సృజనతో కలసి రెండవ జోన్ లోని 9వవార్డులో గురువారం పర్యటించారు. 9వ వార్డులోని జోడుగుల్లపాలెం గ్రామంలో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకట స్వాతి, గ్రామ పెద్దలుతో కలసి ఆయా ప్రాంతాలలో కాలువలు పూడికతీత, ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్త, భవనాలకు దగ్గరగా ఉన్న గృహావసర విద్యుత్ లైన్లు పరిశీలించారు. కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించనందుకు వార్డు శానిటరీ ఇన్ స్పెక్టర్ మరియు వార్డు శానిటరీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగు శాఖాపరమైన చర్యలు తీసుకొవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ వైర్ల నుండి నివాసస్తులకు ఎటువంటి హాని కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. జోడుగుల్లపాలెం మధ్యలో గల అంగన్వాడీ బిల్డింగ్ మరియు ప్రాథమిక పాఠశాల భవనం పరిస్థితులను కార్పొరేటర్ మేయర్ కు, కమిషనర్ కు వివరించగా తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజనీరింగు అధికారులకు మేయర్ సూచించారు. ప్రైవేట్ బిల్డింగ్ లో గల 5వ వార్డు సచివాలయాలను సొంత భవనాలకు మార్చేందుకు గాను ప్రస్తుతం ఉన్న సామాజిక భవనంపై అదనపు నిర్మాణాలు చేపట్టాలని ఇంజనీరింగు అధికారు లను ఆదేశించారు. చేపలు ఎండబెట్టుకునేందుకు వీలుగా ప్లాట్ ఫాం ఒక ఎకరా స్థలంలో అటవీ శాఖ అనుమతులతో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రజకులకు సౌకర్యంగా దోభీఖానా ఏర్పాటు, జోడుగుల్లపాలెం మరియు ఆరిలోవ ప్రాంతాలలో మినీ రైతు బజార్లు ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని పట్టణ ప్రణాళిక / ఇంజనీరింగు అధికారులను కోరారు. సర్వే నెం. 143/2 లోగల 70 సెంట్ల విస్తీర్ణం ఉన్న స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, 9వ వార్డులో యు.జి.డి. వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని, రోడ్ల పక్కన గల ఖాళీ స్థలంలో చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి, విశాలాక్షి నగర్ లో రెవెన్యూ కోలనీ అసోషియేషణ్ వారు బీచ్ దగ్గరలో గల స్మశానవాటికను అభివృద్ధిపరచాలని, రైతు బజారును క్రమపద్దతిలో నిర్వహించాలని, విశాలాక్షి నగర్ వద్ద గల కోలనీల్లో మిగిలిపోయిన గృహాలకు భూగర్భ డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని అసోషియేషన్ వారు కోరారు.

ఈ పర్యటనలో జివిఎంసి వివధ విభాగాల అధికారులు, రెండవ జోనల్ కమిషనర్, వై.ఎస్.ఆర్.సి.పి. తూర్పు నియోజక సమన్వయ కర్త ఎ. విజయ నిర్మల, గ్రామ పెద్దలు, విశాలాక్షి నగర్ రెవెన్యూ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ‘రాజకీయ దురుద్దేశంతోనే ఆరోపణలు’

అమరావతి: రాజకీయ దురుద్దేశంతోనే ఇసుక టెండర్లపై టీడీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ హయాంలోనే ఇసుక దోపిడీ జరిగిందని, విచ్చల విడిగా ఇసుకను దోచుకున్నారని ఆరోపించారు. ఇసుక టెండర్లలో టీడీపీ నేతలు ఎందుకు పాల్గొనలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ద్వారానే టెండర్లు పిలిచామన్నారు. రూ.120 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్ చేసిన సంస్థ దివాళా తీసిందని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వినియోగదారులకు సక్రమంగా ఇసుక సరఫరా అందిస్తున్నామని, సొంతంగా వినియోగదారులే ఇసుక తరలించేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. అలాగే ఇసుక అక్రమాలపై ఫిర్యాదులకు కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశాం పెద్దిరెడ్డి వివరించారు.

## ఆదిత్యుని దర్శించుకున్న ప్రెస్ అకాడమని చైర్మన్



శ్రీకాకుళం : రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి గురు వారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మం కూర్మనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు శ్రీనాథ్ రెడ్డి విచ్చేసారు. సూర్యనారాయణ స్వామి వారి ఆలయానికి చేరుకున్న ఛైర్మన్ కు ఆలయ కార్యనిర్వాహక అధికారి మరియు దేవదాయ శాఖ సహాయ కమీషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ స్వామి వారి పూజాకార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి మహత్యం, స్థల పురాణాన్ని వివరించారు. అనంతరం అనివెట్టి మండపంలో స్వామి వారి ఆశీర్వచనాలను అందించారు. శ్రీకూర్మం ఆలయం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్థల పురాణాన్ని ఆలయ విశిష్టతను వివరించారు. శాలిహుండం పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రెస్ అకాడమి ఆన్ లైన్ ద్వారా డిప్లమో కోర్సును ప్రవేశపెట్టుటకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వెబ్ సైట్ ను రూపొందించి అందులో విజయగాధలు, మంచి వార్తాంశాలు తదితర అంశాలను పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. మీడియా వ్యవస్థలో నాణ్యత పెరుగుటకు సమాజానికి దిశానిర్దేశం చేయగలిగే స్థాయికి ఎదుగుటకు గల ప్రామాణలు ఉండగలిగే విధంగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం చేస్తూ జర్నలిజం కోర్సులలో చేరుతున్న జర్నలిస్టులకు ఫీజులలో రాయితీలు కల్పించుట జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 12 జిల్లాల్లో పర్యటించామని, ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాకు పర్యటనకు వచ్చామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో ప్రెస్ అకాడమి ఆన్ లైన్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com